ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

ఉదయం * *

Regd. A-389

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విడిగా పంపడం ద్వారా రు
సంవత్సరానికి	30-60	30-00	38-00
అర సంవత్సరానికి	15-30	16-00	20-00
మూడు నెలలకు	7-65	8-50	10-50
ఒక నెలకు	2-55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

స్పెషల్ 99 అంగుళాలవరకు కాలం అంగుళానికి	రు.	4.00
కంట్రాక్టు 100 అంగు॥ 12 నెలలకు	"	3.00
కవర్పేజీ, బెండర్లు, కోర్టు నోటీసులు	"	6.00
కవర్పేజీ అర్థక్షేత్రపన్యాసాలు	"	4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
ఆంధ్రభూమి,
సికింద్రాబాద్ (ఆం ప్ర.)
వివరాలకు

111155

సంపుటి 5 : సంచిక 224 ★ సికిందరాబాద్ 18-5-1965 మంగళవారం ★ 6 పేజీలు : 7 పైసలు

బ్రిటిష్ ప్రతిపాదనలలో మరికొన్ని మార్పులు

భారత ప్రభుత్వ అభిప్రాయాలు హైకమిషనర్‌కు వివరణ

రెండు అంశాలపై ఇప్పటికీ భేదాభిప్రాయాలు

న్యూఢిల్లీ మే 17 (పి. టి ఐ)

పాకిస్తాన్ ప్రభుత్వంతో దౌత్యస్థాయిలో జరిపిన చర్చలద్వారా కచ్ మడుగు వివాద పరిష్కారానికి బ్రిటన్ తొలుత చేసిన ప్రతిపాదనలలో మరి కొన్ని మార్పులు చేసినట్టు తెలుస్తున్నది

బ్రిటన్ తాజా ప్రతిపాదనపై భారత దేశం అభిప్రాయాలను విదేశాంగ కార్యదర్శి శ్రీ వి ఎస్ యూ బ్రిటిష్ హైకమిషనర్‌కు తెలియ పరచారు అంతకుముందు మంత్రివర్గ అత్యవసర కమిటీ వీటిని పరిశీలించింది

అధికార వర్గాలద్వారా తెలిసినసమాచారాన్నిబట్టి పాకిస్తాన్‌తో చర్చలజరపడానికి ముందు కచ్-సింధు సరిహద్దులో పూర్వ పరిస్థితి పునరుద్ధరింపబడాలన్నదే ఇప్పటికీ ఇండియా వైఖరి బ్రిటన్ చేసిన తాజా ముసాయిదా ఇండియా వైఖరికి పూర్తిగా అనుగుణంగా ఉన్నదని భావిస్తున్నారు. కాని పూర్వ పరిస్థితి పునరుద్ధరణ విషయంలో మాత్రం రాజీకి అవకాశాలేదని ఇండియా స్పష్టంగా తెలియపరచినది

పాకిస్తాన్ వైఖరి

జరగబోయే చర్చలు భారత పాకిస్తాన్ సరిహద్దు అంతటికీ సంబంధించి ఉండే ఎడంలో కచ్ మడుగుప్రాంతంలో పాకిస్తాన్ యుద్ధాపూర్వస్థితి పునరుద్ధరణకు సిద్ధమేనని కరాచీ వార్తలనుబట్టి తెలుస్తున్నది ఈ అవకాశాన్ని పురస్కరించుకొని కాశ్మీర్ సమస్యను తింగతోడ మే పాకిస్తాన్ ఉద్యమమని స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది.

అయితే భారతదేశం మాత్రం అటువంటి మరమరుపుంటమాత్రం ఒప్పుకోదు ఎందుకంటే ఇప్పుడున్న వివాదం మడ్డా కచ్ మడుగు ప్రాంతంలో పాకిస్తాన్ దురాక్రమణకు సంబంధించినది.

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య ఇంకా అంగీకారం కుదరకపోయినా బ్రిటన్ తన ప్రయత్నాన్ని కొనసాగిస్తూనే ఉండగలదని తెలుస్తున్నది దౌత్య స్థాయిలో జరుగుతున్న ప్రస్తుత సంప్రతింపుల పరంపరలో ఇంకా ఎవరూ తుదిమాట చెప్పలేదు.

కచ్ వివాదంలో ప్రస్తుత విభాగాన్ని పురస్కరించుకొని భారత పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణలేమీ జరగలేదు

జూలైనెల కు బ్రిటన్ ప్రసుతం చేస్తున్నకృషి ఫలించకుండా ఇండియా మొండివైఖరిని అవలంబిస్తున్నా పాకిస్తాన్ దుష్ప్రచారం చెప్పుడూ సాగించడానికి ఇండియా అవకాశాన్ని కలిగించలేదు.

ఈవిషయంపై పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ ప్రచారం చేసిన వార్త సత్యాన్ని వక్రీకరించి చిత్రీకరించినదని అధికార వర్గాలవారు వ్యాఖ్యానించారు

యు ఎన్ ఐ విలేకరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు

రెండు అంశాలపై భారత పాకిస్తాన్ మధ్య లేదా ప్రాయిలు ఉన్నట్టు తెలుస్తున్నది

ఒకటి యథాపూర్వ పరిస్థితి అంటే పదిమటికే రెండవది ప్రాంతానికి సంబంధించిన వివాదం ఉన్నదా లేదా అన్నది

పాకిస్తాన్‌కు అనుకూలం

బ్రిటన్ నిర్మాణంలో పాత యథాపూర్వ పరిస్థితి అనేదానికి అర్థం ఇదీ మనకైతే ఖరికి అనుగుణంగా ఉన్నప్పటికీయథాపూర్వ పరిస్థితి అంటే పదిమటికే విషయంలో మాత్రం పాకిస్తాన్ వైఖరికి అనుగుణంగా ఉన్నదని తెలుస్తున్నది

ఇక్కడ ఇంకా పునరుద్ధరింపబడిన ఎరువాత కచ్‌లో ప్రాంతానికి సంబంధించిన వివాదమంతటిపై చర్చ జరగాలన్నది పాకిస్తాన్ వాదం పరిహద్దు పర్దు బాటు విషయమే కాని ప్రాంతానికి సంబంధించిన వివాదమేదీ లేదన్నఇండియా వైఖరి ఇది పూర్తిగా చిన్నది పరిహద్దు రేఖ నిర్ణయాటువిషయంమాత్రమే చర్చించడానికి ఢిల్లీ సిద్ధంగాఉన్నది

లెనిన్‌గ్రాడ్ ప్రయాణం మండి విదేశాంగ కార్యదర్శి సి ఎస్ ఝా అనుకోకుండా తిరిగి రావడంతో కచ్ వివాదంపై సంప్రతింపులు రాజధానిలోతిరిగి పారంభమైనాయి

ఝా తిరిగిరాగానే బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ జాన్ ప్రేమన్ ఆయనను కలుసుకొని సంభాషణలు జరిపారు.

నిమ్మకాయలంత వడగళ్లు

బెంగుళూరు, మే 17

పేట పాయంబాలం ఇక్కడ ఉరుములతో కూడుకొన్న వడగళ్ళ వర్షం కురిసినది. నిమ్మకాయలంత వడగళ్ళు పడ్డాయి. తీవ్రమైన గాలికూడా వీచి నగరంలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ కార్యాలయాలు దెబ్బతిన్నవి.

లండన్ వెళ్ళి స్టాసే చేసిన ప్రకటన వాస్తవానికి విరుద్ధం

న్యూఢిల్లీ, మే 17 (పి టి ఐ)

ఉదకమండలంలోనే షేక్ అబ్దుల్లాను తట్టిలేపుగా కలుసుకున్నందుకునిర్బంధింపబడి కొన్నిరోజులక్రితం దేశంనుండి పంపివేయబడిన లండన్ సండేటైమ్స్ ప్రత్యేక విలేకరి టామ్‌సాసి పోలీసులకు ప్రాసిక్యుట్చేయబడాలంట్యూలంలో అబ్దులాను కలుసుకోవడానికి తాను కలెక్టరు అనుమతి పొందివున్నప్పన్న నమ్మకం అబ్దుల్లా ఇటీవద్దమన్న భద్రతాధికారులు అతను కలిగించినట్టు అంగీకరించాడు.

భద్రతాధికారులేకాక షేక్ అబ్దుల్లా మీర్జాఅఫ్జల్ బేగ్ కూడా అలాగే అనుకునేవిధంగా స్టాసే ప్రవర్తించాడు.

నిబంధనల అతిక్రమించినందుకు అధికారులను మోసగించినందుకు స్టాసీ తన బాబా లండ్ తమామణలు చెప్పుకొన్నారు ఆ వాఖ్యాలంప్రతిని నేడు ఇక్కడ పత్రికావిలేకరులకు అందజేశారు

మద్రాస్ ప్రభుత్వఉన్నతాధికారి ఖండన

కోయంబత్తూరు మే 17 (పి టి ఐ)

కోయంబత్తూరు సెంట్రల్ జైలులో కడుగురు పాంతకులను ముగ్గురు దొంగలను వుంచినగదిలో తానుకూడాఉన్నట్టు బ్రిటిష్ జర్నలిస్టు టామ్‌స్టాసేలండన్‌లో అరోపించినట్టు వెలువడిన ప్రకటనలోని అంశాలు పూర్తిగా అసత్యమని మద్రాస్ ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు అభివర్ణించారు

స్టాసేనిజైలులోని ఒక హాస్పిటల్ లో వుంచినట్టు ప్రభుత్వాధికారి చెప్పారు జైలులోఇచ్చిన ఆహారం బాగుందని స్టాసేచెప్పినట్టు కోయంబత్తూరు జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ టి.టి.వి తెలిపారు

స్టాసేజైలులోఉన్న నాలుగురోజులు అయనకు యూరోపియన్ భోజనం ఇచ్చారు.

లండన్ వెళ్ళి స్టాసే పేరు ఫిరాయింపు

లండన్, మే 17 (ఎ ఫ్ పి)

ఇండియా నుండి బహిష్కరించిన అనంతరం ఇక్కడికు వచ్చిన లామ్‌స్టాసే నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ తనను విడుదల చేయడానికి ముందు ఒక ఉమార్పణపత్రాన్ని సంతకం పెట్టమని ఇంకా జైలులో ఉంచుతామని బెదరించి దానిపై బలవంతగా సంతకం చేయించారని చెప్పారు.

ఆ ప్రకటనలోని ఉదంశాన్ని భారత అధికారులు కల్పించారని దానికి ఏమాత్రం ఆధారం లేదు పూర్తిగా 90 పాళ్ళు అబద్ధాలున్నవి అని ఆయన అన్నారు. రాసినప్పటి నుండి పరిశోధన ఉన్నదన్నారు.

హెబియస్ పిటిషన్‌ను పురస్కరించుకొని నందాకు కోర్టు నోటీసు

అలహాబాద్ మే 17 పి టి ఐ

యు పి లెజిస్లేటివ్ కౌన్సిల్ పర్యుడు అవిశ్వాద కమ్యూనిస్టు అయిన శ్రీ తేజ్ బహాదుర్ సింగ్ దాఖలు చేసుకున్న హెబియస్ కార్పస్ పిటిషన్‌ను పురస్కరించుకొని అలహాబాద్ హైకోర్టు నేడు కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాకు నోటీసు జారీచేసింది

శ్రీ తేజ్-బహదుర్ సింగ్‌ను రక్షణ నిర్బంధనలక్రింద అరెస్టు చేశారు శ్రీ సింగ్ తరపున దాఖలుచేసిన పిటిషన్ న్యాయమూర్తి శ్రీ ఆర్. కె గర్గ్ రాష్ట్రప్రభుత్వం పంత్రపై చెందడంతో నిమిత్తం లేకుండానే శ్రీ నందా గైకొన్న ఒక నిర్ణయాన మరించే ఈ అరెస్టులు జరిగాయని పేర్కొన్నారు శ్రీ నందా స్వయంగా తమ ప్రకటనలో అంగీకరించారని ఆయన ఉదహరించారు.

మే 27వ తేదీనాడు ఈ పిటిషన్ పై పరిశీలన జరుగుతుంది

ఆగస్టు 16 నుండి పార్లమెంట్ వర్షాకాల సమావేశం

న్యూఢిల్లీ మే 17 (యు ఎన్ ఐ)

పార్లమెంట్ వర్షాకాల సమావేశం ఆగస్టు 16 నుండి ప్రారంభం కావచ్చు సెప్టెంబర్ 24 వరకు ఈ సమావేశం సాగుతుంది

శ్రీ శాస్త్రి కీవ్ చేరిక

మాస్కో మే 17 (రాయిటర్)

భారత ప్రధాని శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి నేడు కీవ్ చేరుకున్నారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది

అగ్నిప్రమాదంలో 250 గుడిసెలు దగ్ధం

3 సంవత్సరాల బాలిక మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మే 17

గిద్దలూరు తాలూకా చెందిన జగటూరు గ్రామంలో ఈనెల 8న సంప్రాప్తించిన అగ్ని ప్రమాదకారణాన 250 గుడిసెలు దగ్ధమైనాయి మూడు సంవత్సరాల వయస్సుగల ఒక బాలిక మరణించింది దాదాపు వేల రూపాయలు అస్తిపాస్తి మేనలు అంచనా వేశారు

పెద్ద రేవులనుండి ఆహార ధాన్యాల సత్వర రవాణా

బొంబాయి మే 17 (పిటిఐ)

దేశంలోని ప్రధాన రేవులనుండిఆహార ధాన్యాల రవాణా చురుకుగా కొనసాగుతున్నట్టు కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ రాజబహాదూర్ నేడు పత్రికా ప్రతినిధులకు ఇక్కడ చెప్పారు

ఏప్రిల్ నెలలో 7.48 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు రేవులనుండి రవాణాఅయినట్టు అయన చెప్పారు ఈ నెలలో రవాణా ప్రమాణం 9.81 లక్షల టన్నులు వుంటుందని ఆయన అన్నారు

ఇటీవల అమెరికాలో జరిగిన రేవు కార్మికుల సమ్మె అనంతరం రేవులలోని ఆహార ధాన్యపు నౌకలలోని సరుకును వెంటనే రవాణా చేయించటంలో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొంటూందని ఆయన చెప్పారు

వచ్చే నెలలోపల బొంబాయిరేవు నుండి 1.25 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు రవాణా కాగలవని మంత్రి పేర్కొన్నారు

గెరిల్లాలపై మాత్రం అమెరికా విమాన దాడుల కొనసాగింపు

సైగాన్, మే 17 (రాయిటర్)

అమెరికా వైమానిక నౌకా దళాల విమానాలు నేడు ఐదవ రోజుకూడా ఉత్తర వియత్నామ్‌పై బాంబులు వేయలేదు కాని దక్షిణ వియత్నాంలో గెరిలా స్థావరాలపై మాత్రం బాంబులు కురిపించాయి

149 మంది జమళి కార్మికుల అరెస్టు

అమృతసర్ మే 17 (పి టి ఐ)

ఉరేగింపులు నగరాలపై గల నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు నేడిక్కడ 149 మంది జమళి కార్మికులనుఅరెస్టుచేశారు

దారిలో మంత్రులు చిక్కుపడ్డ సంఘటన

హైదరాబాద్ మే 7 (యస్ ఎస్)

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గత రాత్రి శాంతూరు నుండి హైదరాబాదుకు తిరిగివస్తూ ఉండగా ముఖ్యమంత్రి ప్రయాణం చెస్తున్న చెవ్రలెట్ కారు చెరోపోవడంవల్ల ముఖ్యమంత్రి. ఆర్థిక మంత్రి రాత్రి అరగంటసేపు మార్గమధ్యంలో ఆగిపోవలసివచ్చినది

ముఖ్యమంత్రి వెంట హైదరాబాదుకు తిరిగి వస్తున్న పత్రికాప్రతినిధులు మార్గ మధ్యంలో చిక్కుపడిపోయిన ముఖ్యమంత్రిని, ఆర్థిక మంత్రిని, తమ జీపులో ప్రయాణం చేయవలసినదని అభ్యర్థించారు ఈ లోగా కారు మరమ్మతు పూర్తి కావడంతోముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి తిరిగి బయలుదేరారు.

మంత్రులందరికీ "అస్టిన్" కారు సమకూరుచడుతున్నాయని ఇప్పటికే కొందరు మంత్రులు "అస్టిన్" కార్లు కావాలంటున్నారని ముఖ్యమంత్రితోసందర్శంలో పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు

లారితిల్లా-దుమాబారి రంగంలో తిరిగి పాక్ సైనికుల కాల్పులు

మరతుపాకులను ఉపయోగించినట్టు అధికార సమాచారం

షిల్లాంగ్, మే 17 (పి టి ఐ)

అస్సామ్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లారితిల్లా-దుమాబారి రంగంలో తూర్పుపాకిస్తాన్ రైఫిల్ దళాలు నిన్న తిరిగి మరతుపాకులతో కాల్పులు ప్రారంభించాయని నేడిక్కడకు చేరిన అధికార సమాచారం ద్వారా తెలుస్తోంది

భారత సైనికులు ఒక తూటాకూడా కాల్పలేదని, ఎవరూ మరణించలేదని కూడా ఆ వివేదికలో పేర్కొన్నారు

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు నిన్న సాయంత్రం ఐదు గంటలనుండి మధ్యరకం మరతుపాకులతోను, రైఫిళ్లతోను కాల్పులు ప్రారంభించారు సుమారు తొమ్మిది గంటలసేపు నిర్విరామంగా జరిపిన యీ కాల్పులలో పాక్ సైనికులు సుమారు వెయ్యి తూటాలపై గా కాల్చారని ఆ అధికార నివేదికలో పేర్కొన్నారు

ఐతే అస్సామ్ తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని ఇతరంగాలలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని అధికార వర్గాలవారు నేడిక్కడ చెప్పారు

త్రిపుర సరిహద్దులలో పాక్ సేనల మోహరింపు

అగర్తాల మే 17 (పి టి.ఐ)

త్రిపురలో నేడ డివిజన్ కేంద్ర పాకిస్తాన్ సైనికులు పెలోనియా పట్టణంవద్ద పరదపలోకి తుర్యలు గైకొంటున్న వనివారిపై తూర్పుపాకిస్తాన్ రైఫిల్ దళ సభ్యులు నేడు కాల్పులు జరిపారని ఇక్కడఅధికారవర్గాలవారుప్రకటించారు

ఈ సంఘటనలో జనసమ్మర్దం హేమీ సంభవించలేదు

త్రిపుర ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తీవ్ర అసంతృప్తి తెలియ చేసింది అదే వర్గాలవారు పేర్కొన్నారు

ఇది ఇలా ఉండగా పెలోనియాకు అభిముఖంగాఉన్న, అమరి పూర్ సబ్ డివిజన్‌లో జాలియాకు సమీపంగాను పాకిస్తాన్ సైన్యాలను భారీఎత్తున కేంద్రీకరించి ఉందని అధికార ప్రతినిధి ధ్రువపరచారు సైనికులవద్ద అధునిక ఆయుధాలుకలవనికూడా పేర్కొన్నారు.

కిరాతక చర్య

జమ్మూ, మే 17

జమ్మూలోని వౌకేలా పండంలో పాకిస్తాన్ కాల్పులలో ఇద్దరు భారతీయ గ్రామస్తులు మరణించగా మరి తలలను

(మిగతా 5వ పేజీలో)

రెండు మతవర్గాలమధ్య జరిగిన సంఘర్షణలో ముగ్గురి మరణం

గోరఖ్‌పూర్, మే 17 (పి టి ఐ)

నిన్న ఇక్కడ రెండు మతాలకు చెందిన వారి మధ్య సంఘర్షణ జరిగిన తరువాత నేడు తిరిగి మామూలుపరిస్థితి నెలకొనివుంది

నిన్నటి సంఘర్షణ సందర్భంలోఇంత వరకు 28 మందిని అరెస్టు చేశారు.

దౌర్జన్యకాండలు నిన్న ఇక్కడ పిప్రాపూర్ ప్రాంతంలో ఒక రైలును ఆపి ఆ రైలులో ప్రయాణం చేస్తున్న కొందరు ప్రయాణీకులను బయటకు ఈడ్చి ముగ్గురిని చంపివేశారు ఒకరిని గాయపరచారు.

మొహర్రం రోజులలో ఒక వర్గానికి చెందిన బాలికలను మరొక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు కాపాడడం వల్ల ఉద్రిక్తత నెలకొనింది

నిన్న ఒక వర్గానికి చెందిన వ్యక్తులు మరొక వర్గానికి చెందిన వారిపై దాడి జరిపి ఒక ఇంటికి నిప్పు ముట్టించారు

పోలీసులు జోక్యం కలిగించకపోతే అప్పటికి వారిపై దాడి జరగేదని హెడ్ కాన్‌స్టేబిల్, ఒక కానిస్టేబిల్ గాయపడ్డారు

లాటిన్ అమెరికా ఆఫ్రికా ఆసియా దేశాల సమైక్య మహాసభ

విన్నెపా, మే 17 (రాయిటర్)

ఆఫ్రికా, ఆసియా లాటిన్ అమెరికా దేశాల సమైక్య మహాసభ వచ్చే జనవరి నెలలో క్యూబాలో జరుగుతుంది

ఆఫ్రికా, ఆసియాదేశాల సమైక్య మహాసభ పై విషయాన్నినిర్ణయించింది

గౌతు లచ్చన్నపై కాంగ్రెస్ వాదులు దాడి జరపారని ఆరోపణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మే 17

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ప్రెసిడెంట్ శ్రీ గౌతు లచ్చన్న అయన అనుయాయులపై ఈ నెల 14న శ్రీకాకుళం జిల్లాలోని పోంపేట తాలూకాలో కొందరు కాంగ్రెస్ వాదులు దౌర్జన్యం జరిపినారని ఆరోపిస్తూ, నిన్నటి రోజున ఇక్కడ జరిగిన స్వతంత్రపార్టీ నగర శాఖ కార్యవర్గ సమావేశంలో విచారం వెలిబుచ్చుతూ తీర్మానించారు దౌర్జన్యానికి కారకులైన వారిపైన చర్య తీసుకోవాలని ఈతీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఈ సమావేశానికి ఉపాధ్యక్షుడు డాక్టర్ హెచ్ ఆర్ వారంగ్ అధ్యక్షత వహించారు అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఎన్ జి రంగా కార్యవర్గ సమావేశానికి ప్రధాన అతిథిగా హాజరైనారు

శ్రీ కాకినాడ జిల్లాలో రాజకీయ కార్యక్రమాలు కొనసాగించడానికి ప్రజలలో పరిస్థితులకు దోహదం కలిగించాలని ముఖ్యమంత్రి వెంటనే స్థానిక పోలీసు శాఖాధికారులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు సలహా యిస్తూ తీర్మానం ఆంధ్రప్రదేశ్ కార్యవర్గం వ్యక్తం చేసింది

జటనగరాల సమస్యలపట్ల ప్రభుత్వం, మున్సిపల్ కార్పొరేషన్ విధులు ఉత్సాహం చూపుతున్నందుకు కార్యవర్గ సమావేశం సంతోషించారు కొత్తపానింగ్ నామపత్రంగా వుందని, నీటి సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా దని విరి దిపాలు శాంతిపదంగా లేవని జంట నగరాలు క్రమబద్ధంగా వృద్ధి చెందడంలేదని ఈ సమావేశంలో ఆరోపించారు

ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ కొట్ట యుద్ధోన్మాది విధానాలను కార్యవర్గ సమావేశంలో నిశితంగా విమర్శించారు ప్రపంచ వ్యవహారాలలో అయన పిచ్చాతాత్మక విధానాన్ని అనుసరించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు

ప్రముఖులు సర్ యస్ యస్ శాస్త్రి టి కె రావు పి ఎ చౌదరి తదితరులు మోతి హాండ్ రంగారావు ప్రభృతులు సమావేశానికి హాజరైనారు. కార్యదర్శి శ్రీ తేజ్‌కరణ్ వందన సమర్పణ చేశారు

లెనిన్‌గ్రాడ్‌లో శాస్త్రి భారీ టర్బయిన్‌ల ఫ్యాక్టరీ సందర్శన

కీవ్ వెడుతున్న భారత ప్రధానికి కొసిగిన్ ఆదర పూర్వకమైన వీడ్కోలు

లెనిన్‌గ్రాడ్ మే 17 (పి టి ఐ)

సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్ పెటరాగా భారతప్రధాని శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి నేడు లెనిన్‌గ్రాడ్ నగరంలో పలు ప్రాంతాలను సందర్శించారు.

భారీ విద్యుచ్ఛక్తి టర్బయిన్లను నిర్మించే కర్మాగారాన్ని, సోవియట్లు అధికారం స్వీకరించినట్టు లెనిన్ మొదటిసారిగా ప్రకటన చేసిన చోటు స్మోల్నీ భవనాన్ని శ్రీ శాస్త్రి నేడు సందర్శించారు. నీవానది తీరంలో భాగంగా నిర్మించిన భూగర్భ రైలుమార్గంపై ప్రయాణం చేశారు.

టర్బయిన కర్మాగారంవద్దపోరవ్వన్ కార్మికులు శిక్షణ పొందుతున్న భారతీయ నిపుణులు శ్రీ శాస్త్రికి పూలమాలలతో స్వాగతం చెప్పారు ఈ కర్మాగారం ప్రపంచ మంతటలో పెద్దదయిన టర్బయిన్ల కర్మాగారమని ఈ కర్మాగార డైరెక్టర్ గ్రుశెవ్ శ్రీ శాస్త్రికి చెప్పారు

భారతదేశంలో అనేక ప్రాంతాలలో "విద్యుత్ కేంద్రాలకోసరకు ఇక్కడ టర్బయిన్లు తయారవుతూఉన్నాయి భారత సంగత్స్ మెట్టూర్ డామ్‌లకు కావలసిన టర్బయిన్లను మన్కడే సిద్ధం చేస్తున్నారు

శ్రీ శాస్త్రి ఇక్కడ కొసాయాదైనమ్మల పరిపుణుల ఒక ఉత్పత్తులు చూశారు శ్రీ శాస్త్రి కొసిగిన్ను ఇరువురు ఈ టర్బయిన్ పనిచేయడం చెప్పారు

భారతదేశానికి ఇతోధికంగా టర్బయిన్లను విరివిగా చేయాలని శ్రీ శాస్త్రి కోరగా 'మీరు డబ్బివ్వండి మేము తప్పక పరిపూర్ణ చేయగలం" అని కొసిగిన్ సమాధానమిచ్చారు

భారతదేశాన్ని సందర్శించిన లెనిన్ అనే కార్మికుడు శ్రీ శాస్త్రిని [illegible] శ్రీ శాస్త్రి [illegible]

ఈ కర్మాగారం 1857లో స్థాపించబడినది. ఈ కర్మాగారంలో పనిచేసే ఒక రష్యన్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా అనుగ్రంథంపై శ్రీ శాస్త్రి వంతకాన్ని తీసుకున్నారు

పనిలో అభివృద్ధికి సంబంధించినకొన్ని సూచనలు గల ఒక లేఖను ఒక కార్మికుడు సోవియట్ ప్రధానికిఅందజేయగా ఈ సూచనలను కూడా పరిశీలించగలనని సోవియట్ ప్రధాని హామీ ఇచ్చారు

శ్రీ శాస్త్రికి క్రానా యార్స్క్ విద్యుదుత్పాదక కేంద్రం సమూనాను

(మిగతా 5వ పేజీలో)

భుసావల్ వంతెన ప్రమాదంపై విచారణ

బొంబాయి మే 17

ఎనిమిది మంది మరణానికి 38 మంది గాయపడటానికి కారణమైన భుసావల్ వంతెన ప్రమాదంపై విచారణకు మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

ఉక్కు, బొగ్గు, పెట్రోలియం ఎరువులు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి తోడ్పాటు

రష్యా సంసిద్ధత చూపినట్టు ఢిల్లీకి తిరిగి వచ్చిన అశోక్ మెహతా ప్రకటన

న్యూఢిల్లీ మే 17 పిటిఐ

ఉక్కు, బొగ్గు పెట్రోలు, ఎరువులు జల విద్యుచ్ఛక్తి ధర్మల్ విద్యుచ్ఛక్తి తదితర కీలక రంగాలలో అభివృద్ధికై భారత దేశానికి సహాయం చేయటానికి రష్యా అంగీకరించినదని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ వెల్లడించారు

రష్యాలో పర్యటన ముగించుకొని తిరిగిరాగానే పత్రికా విలేకరులతో సంభాషిస్తూ శ్రీ అశోక్ మెహతా పై విధంగా తెలియచేశారు

రష్యా సహాయం చేయదలచుకున్న వివిధ భారతీయ ప్రాజెక్టుల వివరాలను తెలియచేస్తూ పాంతిక సహాయంతో పాటు వివిధ పరిశ్రమలలో పనిచేసే నిపుణులకు శిక్షణనివ్వడానికి కూడా రష్యా సంసిద్ధత తెలియచేసినదని శ్రీ అశోక్ మెహతా చెప్పారు.

పంచవర్షీయ ప్రణాళికా కాలంలో భారత రష్యాల మధ్య జరిగిన ఒప్పందాలకు రెట్టింపు జరగలదనిఆయన చెప్పారు.

బిలాయి ఉక్కుఫ్యాక్టరీ ఉత్పత్తి పెంచడంలోనేగాక బొకారో ఉక్కు ఫ్యాక్టరీని అభివృద్ధి పరచడంలోకూడా తోడ్పడడానికి రష్యా అంగీకరించినదని తెలియచేశారు

ఉక్కు ఫ్యాక్టరీలలో కోక్ గా ఉపయోగపడే బొగ్గు ఉత్పత్తి విషయంలోకూడా రష్యా సహాయం చేస్తుందని ఆయన చెప్పారు పాత పడిలక్షల కోక్ బొగ్గుమఉత్పత్తికి అవకాశంగల 11గనులు రష్యా సహాయంతో ప్రారంభించబడతాయని ఆయన చెప్పారు

బిలాయ్, బొకారో ఉక్కుఫ్యాక్టరీల ఉపయోగానికై మూడు ఇనుపరాయిగనులు ప్రారంభించ బడతాయని శ్రీ అశోక్ మెహతా చెప్పారు వాలుగవ పంచవర్షీయ కేంద్ర మౌలిక గనులఅన్వేషణ కార్యక్రమాలకు రష్యా సహాయం అందుతుందని యీమొత్తంలో అధికభాగం తాను భరించగలవని రష్యా తెలియచేసినదని ఆయన చెప్పారు.

2కోట్ల 50 లక్షల టన్నుల మామూలు శుద్ధిచేసే శక్తిగల నూతన శుద్ధి కర్మాగారం నెలకొల్పే విషయంలో రష్యా ఆసక్తి చూపినదని అదే విధంగా నూతన శుద్ధి కర్మాగారం నెలకొల్పడంలో రష్యా సహాయం చేస్తుందని ఆయన తెలియచేశారు

రష్యాలో పర్యటన ముగించుకొని తిరిగిరాగానే పత్రికా విలేకరులతో సంభాషిస్తూ శ్రీ అశోక్ మెహతా పై విధంగా తెలియచేశారు

రష్యా సహాయం చేయదలచుకున్న వివిధ భారతీయ ప్రాజెక్టుల వివరాలను తెలియచేస్తూ పాంతిక సహాయంతో పాటు వివిధ పరిశ్రమలలో పనిచేసే నిపుణులకు శిక్షణనివ్వడానికి కూడా రష్యా సంసిద్ధత తెలియచేసినదని శ్రీ అశోక్ మెహతా చెప్పారు.

పంచవర్షీయ ప్రణాళికా కాలంలో భారత రష్యాల మధ్య జరిగిన ఒప్పందాలకు రెట్టింపు జరగలదనిఆయన చెప్పారు.

బిలాయి ఉక్కుఫ్యాక్టరీ ఉత్పత్తి పెంచడంలోనేగాక బొకారో ఉక్కు ఫ్యాక్టరీని అభివృద్ధి పరచడంలోకూడా తోడ్పడడానికి రష్యా అంగీకరించినదని తెలియచేశారు

ఉక్కు ఫ్యాక్టరీలలో కోక్ గా ఉపయోగపడే బొగ్గు ఉత్పత్తి విషయంలోకూడా రష్యా సహాయం చేస్తుందని ఆయన చెప్పారు పాత పడిలక్షల కోక్ బొగ్గుమఉత్పత్తికి అవకాశంగల 11గనులు రష్యా సహాయంతో ప్రారంభించబడతాయని ఆయన చెప్పారు

బిలాయ్, బొకారో ఉక్కుఫ్యాక్టరీల ఉపయోగానికై మూడు ఇనుపరాయిగనులు ప్రారంభించ బడతాయని శ్రీ అశోక్ మెహతా చెప్పారు వాలుగవ పంచవర్షీయ కేంద్ర మౌలిక గనులఅన్వేషణ కార్యక్రమాలకు రష్యా సహాయం అందుతుందని యీమొత్తంలో అధికభాగం తాను భరించగలవని రష్యా తెలియచేసినదని ఆయన చెప్పారు.

2కోట్ల 50 లక్షల టన్నుల మామూలు శుద్ధిచేసే శక్తిగల నూతన శుద్ధి కర్మాగారం నెలకొల్పడంలో రష్యా సహాయం చేస్తుందని ఆయన తెలియచేశారు

ఈ వారంలోనే ఎవరెస్టు శిఖరారోహణ

న్యూఢిల్లీ మే 17 (పి టి ఐ)

భారత ఎవరెస్టు పర్వతారోహణ బృందం ఈ వారంలో ఏదో రోజున శిఖరాన్ని ఎక్కగలదని ఇక్కడికి అందిన ఒక సందేశం ద్వారా తెలుస్తున్నది.

పన్నులపరపతి సర్టిఫికెట్లజారీకి సలహాబోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 17 యు ఎన్ ఐ

1958 సంవత్సరపు ఫైనాన్స్‌బిల్లులో పేర్కొన్నవిధంగా ఎగుమతి చేసేవస్తువులకు పన్నుల పరపతి సర్టిఫికెట్లు ఇచ్చే పథకం అమలుపై ప్రభుత్వానికి సలహా వ్యవహారాలకు ఒకబోర్డును నియమించారు కేంద్రప్రభుత్వ మంత్రిత్వశాఖల కార్యదర్శి శ్రీ డి ఎన్. ఘోష్ ఈ బోర్డు అధ్యక్షుడు.

పంచాంగం

మంగళవారం, మే 18

శ్రీ శుభకృత్ సంవత్సరం దక్షిణాయనం వసంత ఋతువు వైశాఖ శుద్ధ తదియ రాత్రి గం॥ 9-43 నిం॥ వరకు తదుపరి చవితి మూల రాత్రి (తెల్లవారు జామున) గం॥ 4-14 వరకు తదుపరి పూర్వాషాఢ వర్జ్యం మధ్యాహ్నం గం॥ 10-32 నిం॥ నుండి గం॥ 12-18 నిం॥ వరకు మరల రాత్రి 2-31 నిం॥ నుండి గం॥ 4-15 నిం॥ వరకు

ఉదయము వ్యాపార, ఆర్థిక సంబంధ విషయములకు, పెళ్ళుచేసుకుటకు ఇండు భూములు కొనుగోలు చేయుటకు, అధికారులతో సంప్రదించుటకు, ప్రయాణములకు అనుకూలము

మధ్యాహ్న పాయం సమయములు ఇండు భూములు కొనుగోలు చేయుటకు, అధికారులతో సంప్రదించుటకు, ఆర్థిక వ్యాపార సంబంధ విషయములకు అనుకూలము

వ్యాపార రంగం – బంగారము, వస్త్రములు, పేర్లధర పెరుగును వెండి, మినపపప్పు, నూనెగింజలు ప్రతి, జనవరి ధర యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

మంగళవారం, 18 మే 65

అవశ్యం కావలసిన గమ్య నిర్దేశం

సుదీర్ఘమైన పార్లమెంట్ సమావేశం ముగిసింది. మూడు మాసాలపాటు నిర్విరామంగా జరిగిన సమావేశం యిటు మంత్రివర్గానికీ అటు ప్రతిపక్షాలకూ ఊపిరి సలపనంత పని కల్పించింది. అశికారభాషా సమస్య, మధ్యాహ్న పాయం సమయములు ఇండు భూములు కొనుగోలు చేయుటకు, అధికారులతో సంప్రదించుటకు, ప్రయాణములకు అనుకూలము

మధ్యాహ్న పాయం సమయములు ఇండు భూములు కొనుగోలు చేయుటకు, అధికారులతో సంప్రదించుటకు, ఆర్థిక వ్యాపార సంబంధ విషయములకు అనుకూలము

వ్యాపార రంగం – బంగారము, వస్త్రములు, పేర్లధర పెరుగును వెండి, మినపపప్పు, నూనెగింజలు ప్రతి, జనవరి ధర యథాతథముగా నుండును

కోసం ఒరిస్సా కనలల ప్రతిష్ఠను కాపాడాలని సంకల్పించారు. ప్రతిపక్ష నాయకులు రహస్య నివేదిక రహస్యాన్ని కాస్తా బట్టబయలు చేసేసరికి తెల్లమొహం వేసి యిరుకులో పడ్డారు.

షేక్ అబ్దుల్లా విదేశ పర్యటనకు యిచ్చిన పాస్ పోర్టు అనుమతించిన విదేశ మారకద్రవ్యం. మొదలైన ఎన్నో విషయాలలో ప్రతిపక్ష నాయకుల తీవ్ర పరీక్షకు మంత్రి వర్గం తట్టుకోలేక పోయింది. కచ్ పోరాట విషయంలోనూ అంతే. పంజాయిపీలు చెప్పుకోవడంతోనే సరిపోయింది గాని పట్టిమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నదనే అభిప్రాయాన్ని కలిగించలేక పోయింది. ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించే వరకూ చాలా సమస్యల గురించి అసలు ఆలోచించనట్లే కనబడదు.

అన్నింటికీ మూలకారణం ఒకటే: ఏ సమస్య పటాస్పష్టమైన పాలసీ లేకపోవడం శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మంత్రివర్గం ఏర్పడి దాదాపు ఒక సంవత్సరం కావస్తున్నది. ఐనా ఒక వ్యక్తిత్వం ఏర్పడ లేదు. ఒక్క పరిణామమే ఎదురవుతూంటే అప్పటి కప్పుడు హడావుడిగా ఒక విధానాన్ని చేకూర్చుకోవడమే గాని. ముందుగానే ఆలోచించుకుని, సాకల్యంగా పరిశీలించి ఒక పాలసీని స్థిరీకరించుకునే పద్ధతి యింకా అలవరచుకోలేదు.

ప్రస్తుతం కొన్ని తీవ్ర సమస్యలు ఉపస్థితమైనాయి గనుక అవి తీరిపోయాయనే భావన రాకూడదు. ఇవాళటికి సద్దు మణిగాయిగాని పరిష్కారం కాలేదు. కిష్టదశమ అధిగమించడానికి చాలా కాలం పడుతుంది. ఈలోపుగా తప్పటడుగులు వేస్తే కిష్టదశ ఎక్కువవుతుంది. కాస్త విరామం దొరికే కాంగ్రెస్ నాయకులు అన్నీ మరిచిపోయి పదవులూ ఎన్నికలూ, వోట్లూ వాటిగురించిన ధ్యానంలోకి వెళ్లిపోవడం పరిపాటి. వాళ్లకు జీవితంలో అవే ప్రధానం. అవే వాళ్ల ఊపిరి. అవాంతర పరిణామాలు వచ్చి పడుతూంటేవిధి లేదన్నట్లు వాటిని ఎదుర్కోవడానికి కొంత కృషి చేసి తీవ్రత తగ్గగానే మామూలు ధోరణిలోకి పోతారు. 1967 ఎన్నికల కోసంమంతనాలూ, నియోజకవర్గాలప్రజలను సంతృప్తి పరచడానికిపథకాలూ అప్పుడే ప్రారంభమైనాయి. ముఖాలు పెత్తందారులు గుసగుసలు ప్రారంభించారు. ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ గృహకలహాలతో కామరాజనాడార్కు నీరసపడుతున్నారు.

అగ్రనాయకులుఇప్పుడైనా కాస్త సమగ్రంగాఆలోచించడం ప్రారంభించి ఉన్నంతంగా వ్యవహరించడం అవసరం. గమ్య నిర్వచనాన్ని వాయిదా వేయడానికి వీలులేని ఘట్టానికి చేరుకున్నాము.

చైనా అణ్వాస్త్ర పరీక్షపై ఇండియాలోని చైనీయుల విమర్శ

కలకత్తా, మే 17 (పి.టి.ఐ)

చాకాపరిణామం చదవ రెండవ అణ్వస్త్రాన్ని పరీక్షచేయడాన్ని భారతదేశంలోని చైనీయుల సంఘం ఖండించింది. ప్రపంచంలో శాంతి నిర్మాయకత్వానికి ప్రయత్నిస్తున్న నిర్మాణాత్మక శక్తులకు ఇది చేసిన అపచారం అని సంఘం అధ్యక్షులు కె. సియాన్ చన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

వైజ్ఞానిక యుగానికి తగిన విద్యా విధానం

నేటి బాలబాలికలు యుక్త వయస్సు వచ్చేవరకి 21వ శతాబ్దంలో ఉంటారు ఎలెక్ట్రానిక్స్, వ్యవసాయం చోదకయంత్రాలు రాకెట్లు అణుశక్తి రసాయన శాస్త్రము ఇప్పటికే మన జీవితంలో ఒక భాగంఅవుతున్నాయి. ఈరోజు మన ఊహకందని విషయాన్నో మన తరువాతి తరంవారిని ఎదుర్కొంటాయి అందుచేత ఆ మారిన యుగంలో పౌరులు అవడానికి, మన బాలబాలికలకు ఎలాంటి పరిజ్ఞానాన్ని కలుగజేయాలి? వారు తెలుసుకోవలసిన విషయాలేమిటి?

పిల్లలకు ఆరు ఏడు సంవత్సరాల వయస్సు వచ్చేవరకూ విషయాలను ఒక క్రమపద్ధతిలో అర్థం చేసుకునే శక్తి వుండదని డాక్టర్లు మానసిక శాస్త్రవేత్తలు అంటున్నారు. వారికి 17 సంవత్సరాలు వచ్చేసరికి విజ్ఞాన శాస్త్రంలో ప్రాథమిక మార్పులు అర్థమవుతాయి. కాని అప్పటికి విజ్ఞాన శాస్త్రం ఇంకా ఎంతో పురోగమిస్తుంది. అంటే పాఠశాలలలో మనం న్యూటన్‌కు సమకాలికులుగానే వుంటున్నాముగాని ఐన్‌స్టీన్‌కు సమకాలికులము కాకపోవడం లేదన్నమాట. చాలా రోజుల విద్యాబోధకులు ఈ సమస్యను గురించి ఆందోళన చెందుతున్నారు. దీన్ని పరిష్కరించడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నేటి విద్యా విధానం కొన్ని శతాబ్దాలుగా రూపొందించబడినది గమనిస్తే, దాన్ని పూర్తిగా మార్చివేయడానికి విద్యావేత్తలు సంకోచిస్తున్నారు. కాని విద్యావిధానం ఎప్పుడు ఒకలాగే లేదు. దానిలో చాలా పెద్ద మార్పులు వచ్చాయి విజ్ఞాన శాస్త్రంలో కన్న కాలు వచ్చాయి. అయితే పాఠశాల కార్యక్రమాన్ని ఎక్కువ చేయడంవల్ల విద్యార్థులకు శ్రమ ఎక్కువ అవుతుంది. ఈ సమస్యను గురించి సోవియట్ యూనియన్‌లోనూ, ఇతర దేశాలలోనూకూడ, తల్లిదండ్రులు విద్యావేత్తలూ ఆలోచిస్తున్నారు.

ఈరోజు పాఠశాలల్లోని బాలబాలికలకు ఎన్నో విషయాలు బోధించి ఇడుతున్నాయి. అనేక ధర్మము పొర్ము లాలు, ప్రయోగాలు, వ్యక్తులపేర్లు వగైరాలు పేర్లు, యుద్ధాలు తేదీలు వగైరాలు. వారు జ్ఞానకోశపెట్టెలోనివి వస్తాయి. వీటన్నిటినీ వేరు కొనడంలో విద్యార్థులకు వేడు కనిపెట్టిఇడుతున్నారు కొన్ని విషయాలను గురించి తెలుసుకోవాలికి తిరిగి దొరకడంలేదు.

పిల్లలకు రేడు బోధించబడే పాటిలో అవసరమైన విషయాలను కొంగిచేయవలసిన అవశ్యకత ఎంతైనా వుంది. అయితే వారికి ఏది అవసరం? ఏది అవసరం? తెలుసుకోవాలి మ్యాకులో చెప్పే పాఠాలు విషయాన్ని గురించి ఆలోచించేటప్పుడు మనం పాఠశాల బోధన పరిమితులను దాటిపోతున్నట్టు కనిపిస్తుంది

విజ్ఞాన శాస్త్రపు సవాలు

మానవ యుగంలో కొనసాగే ప్రగతిలో పాఠశాల పురోగమనం ఒక ప్రధాన విషయం అవుతోంది గనుక సామాన్య విద్యా బోధన పట్ల మన భావాలు మారుతున్నాయి. బహుళ రకాల శాస్త్రానికి గడిచే శాస్త్రానికి మాటలో సంబంధంగల ఇతర విషయాలకి ప్రాధాన్యత ఇవ్వవలసి వుంటుందేమో అయితే, పారమ్పర్యం కళలు చరిత్ర మొదలైన విషయాలమాట ఏమిటనే ప్రశ్న వస్తుంది.

చిక్కులతోకూడిన యీ సమస్యను కూడిందు. తీసివేతలతో పరిష్కరించడం. పాఠశాల జీవితంలో గణితశాస్త్రం మరి కొన్ని మార్పు రావాలి. పిల్లలు వివిధ విషయాలు ఎంత నేర్చుకోవాలి అనే సమస్యకంటే వారికి విషయాలను ఎలా బోధించాలి అనేది ఎక్కువ ముఖ్యం

ఈ విషయమై పోలిసిటీ యూనియన్‌లో విస్తారంగా చర్చలు ప్రయోగాలు జరుగుతున్నాయి పెకండరీవిద్యా విధానాన్ని మెరుగుపరిచి భవిష్యత్తులో బాలబాలికలు సర్వతోముఖ విజ్ఞానాన్ని కలిగించడం ఎలాగ అనే సమస్యపై ప్రతి కలలోనూ, విద్యావేత్తల మధ్యచర్చలు జరుగుతున్నాయి.

ఆలోచించడం నేర్చుకోవాలి

కొంతమంది అధ్యాపకయంత్రాలను ఉపయోగించాలని ప్రతిపాదిస్తున్నారు. పిల్లలకు ఎంత నేర్పాము అనే దానికంటే వారికి ఎంత అర్థమైంది అనేదే ముఖ్యం. పిల్లలు బుర్రలలో కి ఎక్కువ విషయాలను కుక్కడం మన లక్ష్యం కాకూడదు. నేర్పే విషయాలను జీర్ణం చేసుకోగల శక్తిని, వారికి కలుగజేయాలి.

జ్ఞాపకశక్తి అనేది పరిమితమైనది కాదని పాఠశాలలో దానిని అభివృద్ధి చేసుకోవచ్చునని విజ్ఞాన శాస్త్రం మనకు తెలుపుతోంది. దినదినిట్టి మానవ మేధస్సుకున్న అపారమైన శక్తిని మనం ఇంకా ఎక్కువగా ఉపయోగించుకోవాలని తెలుపుతుంది. మన విద్యాబోధన విధానాన్ని మెరుగు చేయడానికిదే మార్గం.

పిల్లలు పాఠశాలలో విద్యార్థులే గాక, యీ ఆధునిక యుగానికి చెందిన వారనే విషయాన్నికూడ మనం గుర్తుంచుకోవాలి మ్యాకులో చెప్పే పాఠాలకంటే ఎక్కువ విషయాలనేవారు తెలుసుకుంటున్నారు. ఉదాహరణకు రేడియో, టెలివిజన్, సినిమా మొదలైనవి ఎలా వుంటాయో వారికి తెలుసుకోవడానికిముందే వారిలో చాలామంది చదవగలిగివుంటున్నారు బడిలో పాఠ్యక్రమాన్ని అనుసరించి మళ్ళీ మనం కొన్నిసార్లు విజ్ఞానం దశలవారీగా బోధించబడాలని అనుకుంటున్నాము. కాని విజ్ఞాన శాస్త్రంలో కొత్త కనిపెట్టుబడుతున్న విషయాలు పాఠశాలలపై ఆధారపడివుండటంలేదు శాస్త్రీయ విజ్ఞానపు నిర్మాణాన్నే అని మారి వేసివున్నాయి. అందుచేతపిల్లలు ఆలోచించడం నేర్చుకోవాలి

నిపుణుల అభిప్రాయాలు

డి. ఎల్. నెహ్రు, వి. దవిదోవ్ అనే సోవియట్ విద్యావేత్తలు కూడా జరిపిన ప్రయోగాలను గురించి ఇలా చెప్పారు.

"పాఠశాలలకు ఆధునిక విజ్ఞానం అందుబాటులో వుండాలంటే విద్యా బ్యాసాన్ని గురించి మనకు పరోక్ష సిద్ధాంతం అవసరం.... పెద్దల ఉపదేశాలకంటే విజ్ఞాన సముపార్జనకు స్వతంత్ర శాస్త్రజ్ఞుని జ్ఞాన సముపార్జన క్రమంలో నేర్పుతుందనిభావించకూడదు మానవజాతి సమకూర్చిన సంస్కృతి నంతనూ పిల్లలు గ్రహిస్తారు. కాని వారు దానిని గ్రహించే క్రమం విధానానికి కొన్ని ప్రత్యేక మార్గాలున్నాయి. వారికి ఆ విషయాలను బోధించి వివరించవలసిన పాగిపోవచ్చు అని మేము జరిపిన పరిశీలనలు తెల్పుతున్నాయి"

ఎల్కొనిన్, దవిదోవ్‌లు, పంతీ ప్రకారం తల్పిన భాషాలు, కేవలం అంకెలకు పేట్లుగా ఆలోచించేటట్లు పోత్సహించే బోధనా పద్ధతుల్వారా పిల్లల మేధాశక్తిని పెంపొందించవ లేయవచ్చు. వని తెలుపుతున్నాయి. ఈ కొత్త పద్ధతులో బోధింపబడిన పిల్లలు పాతపద్ధతిలో బోధింపబడిన పిల్లల కంటె మెరుగుగా వున్నారని ప్రయోగాలు రుజువు చేశాయి. పరిశీలనాశక్తి ఆలోచనాశక్తి, జ్ఞాపకశక్తి మాట్లాడే శక్తి వారిలో ఎక్కువ అయినట్లు కనబడింది

విజ్ఞాన శాస్త్రం తరితగతిని అభివృద్ధి చెందడంవల్ల విద్యాబోధన మరింత క్లిష్టం అవుతోంది. కాని ఒకవిధంగా అదిమాత్రం అవుతోందికూడ. అదిగంట మోగగానే స్కూలుకు పరుగెత్తే శాస్త్రజ్ఞులూ పరిశోధకులూ ప్రతి రోజూ కేడు కనిపిస్తున్నారు. యువకరం వారిని 21వ శతాబ్దపు పౌరులుగా తయారు చేయవలసినఅవసరాన్ని వారు ఎక్కువ దృష్టిపెడుతున్నారు.

యువజనోద్యమాన్ని పునర్నిర్మించాలని శ్రీశ్రీ ఉద్బోధ

ఒంగోలు, మే 17

"పీడిత ప్రజల విముక్తి విప్లవకారి తవలం" అని ఒంగోలు కాలూకా యువజన మహాసభను ప్రారంభిస్తూ మహాకవి శ్రీశ్రీ అన్నారు.

ఒంగోలు కాలూకా యువజనమహాసభను ఈ నెల 15వ పేర్నమిట్ట గ్రామములో మహాకవి శ్రీశ్రీ ప్రారంభించారు. మే 7,8,9 తేదీలలో వైజ్ఞానిక కార్యక్రమాలు ఆటలపోటీలు జరిగినవి.

40 గ్రామములనుండి 200 మంది ప్రతినిధులు మహాసభకు హాజరైనారు. మహాసభను మహాకవి శ్రీశ్రీ ప్రారంభిస్తూ యువజనులోకంలో స్ఫూర్తి ఆవరించి యున్నదని, యువజన సంఘాలను పునర్నిర్మాణము యవజనసిన అవసరము చాలా వున్నదని స్వాతంత్ర్యము శాంతి, అభ్యుదయము అన్నమాటలు కేవలం ఆదర్శాలుగానే మిగిలిపోయాయని అన్నారు.

అవసరం ఇలా అన్నారు. "శాంతిని" అందరు కోరుకుంటారుగాని సామ్రాజ్యవాదులుశాంతి పేరుచెప్పుతూనే యుద్ధాన్ని కొనసాగిస్తారు. భారతదేశం యుద్ధంకోరకపోతేలేదు అంటూనే వియత్నాం ప్రజల చిత్రహింసలకు గురిచేస్తూన్న అమెరికాలో ఉన్నటువంటి స్వాతంత్ర్యాన్ని భారతదేశము కోరుకోడం హాలీవుడ్ సినిమాలలో ప్రేమపేరిట కామం, క్రమలను ప్రవేశపెడుతున్నారు. కొంత మంది భారత రచయితలు కూడా తమ రచనలలో అమెరికా అనుసరణ పై ఖరి అవలంబిస్తున్నారు. వారు తమ పైఖరిని వదిలిద్దులోకాలి శాంతి అనేది చాలాముఖ్యం. అయితే శాంతి పైవమిక్ గానూ ఉద్దేశపూరితంగానూ. ఉత్పాహపూరితంగానూ, పుంజాలి, యువకులంతా అందుకు పాటుపడాలి ఆకలి అనారోగ్యం లో భారత ప్రజలు బాధపడకుండా చూడాలి అంటే పెట్టుబడిదారులూ కాంగ్రెస్ పార్టీ పెట్టుబడిదారు ధనికుల్ని మరింత ధనికులుగానూ, పేదల్ని మరింతపేదలుగా చేస్తుంది కాబట్టి సోషలిజాన్ని పరిపూర్ణంగా అమలుపరిచి దేశాన్ని పేదరికంనుండి బయటపడేయడం అంటే దేశంలోని పెట్టుబడి కంటే అభ్యుదయం మహాకవి శ్రీశ్రీ అన్నారు.

కాగా సా. 10 లకు 3 వేల మంది వాలంటీర్ల మహాసభకు శ్రీ భూపతి వెంకటేశ్వర్లు (గ్రామ యువజన సంఘ కార్యదర్శి) అధ్యక్షత వహించారు. పరిరంగనాథలో ఆటలపోటీలలో విజేతలకు శ్రీ వి. వెంకటేశ్వరు స్టేట్ ప్రెయర్ బహుమతి ప్రదానము చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనములలోని విజేతలకు మహాకవి శ్రీశ్రీ బహుమతులు ప్రదానము చెప్పబడినది

లేకుండా డిసెక్ చేయడం అంటే పారిపత్యహక్కు అని మంటగలిపినట్లే దేశంలో పీడిత ప్రజానీకము కొరకు, ప్రజాస్వామ్యము కొరకు నిరంతరం పోరాడే నిస్వార్థ దేశభక్తుల్ని అక్రమంగా అన్యాయంగా, చేరంలేకుండా డిసైడ్ చేసింది. ప్రభుత్వం యువకులంతా సమైక్యంగా పేదు భారతదేశము లో కొనసాగుతున్న యీ ఫాసిస్టువిధానానికి వ్యతిరేకముగా ఐక్యంగా పోరాడాలి పావంతు చేసుకూడా పీడిత ప్రజల విముక్తి పోరాటానికి విప్లవోద్యమానికి వాకలానికి పదు నెక్కించి పోరాడుతాను. వయస్సులో నేను పెద్దవాడనై వమహాప్రస్థానంలాంటి వుత్తేజాన్ని మరలపొంది పీడిత ప్రజా బాహుళ్యంధోళంలో భారతవిప్లవాన్ని పెడబల్లడానికి ప్రయత్నిస్తానని శపథం చేస్తున్నాను.

శ్రీ వల్లం నరసింహారావు మరికొంత మంది ప్రముఖులు మహాసభలో వుపన్యశించారు.

ఎమెర్జెన్సీ నాటకసంఘాలకు రైల్వే కన్వెన్షన్ ఏర్పాటుచేసి కళా కారులను పోషించాలని, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. మద్రాసు రాష్ట్రంలో రేడియో ప్రసారములలో తెలుగు కార్యక్రమములను, క్రమక్రమముగా తొలగిస్తున్నారని. అసేకమంది తెలుగు కళాకారులు ప్రజలు మద్రాసురాష్ట్రంలో రాష్ట్రము వారు తెలుగు ప్రసారములకు అవకాశమివ్వి తెలుగు ప్రజలకు న్యాయము కలుగజేయాలని కోరుతూ మహాకవి శ్రీశ్రీ ప్రతిపాదించిన తీర్మానమును ఏకగ్రీవముగా మహాసభ ఆమోదించివేది

తరువాత 21 మంది సభ్యులతో కాలూకా యువజన కమిటీని ఎన్నుకొన్నారు.

రాత్రి గం. 10 లకు 3 వేల మంది వాలంటీర్ల మహాసభకు శ్రీ భూపతి వెంకటేశ్వర్లు (గ్రామ యువజన సంఘ కార్యదర్శి) అధ్యక్షత వహించారు. పరిరంగనాథలో ఆటలపోటీలలో విజేతలకు శ్రీ వి. వెంకటేశ్వరు స్టేట్ ప్రెయర్ బహుమతి ప్రదానము చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనములలోని విజేతలకు మహాకవి శ్రీశ్రీ బహుమతులు ప్రదానము చెప్పబడినది

రక్షణశాఖ కన్సర్వేన్సీ సిబ్బందికి యూనిఫారం సరఫరా ఆవశ్యకత

ఉద్యోగులసంఘం అభ్యర్థన

సికింద్రాబాద్, మే 17

సికింద్రాబాద్ డిఫెన్స్ కన్సర్వేన్సీ ఉద్యోగులసంఘం మే 18 నాటి సమావేశం జాతీయ రక్షణనిధికి ప్రతి ఉద్యోగి ఒక నెల జీతం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించింది. దేశ సంక్షోభ పరిస్థితి నెదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో చీపురు పనివారి అభ్యర్థనలను అంగీకరించ వలసిందిగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకూడదని కూడా నిశ్చయించింది

కన్సర్వేన్సీ సిబ్బందికి యూనిఫారం సరఫరా విషయంలో ప్రభుత్వం అమలుపరచగలదని సంఘం తన ఆశాభావాన్ని ప్రకటించింది.

ఎల్. ఇవనోవా

విధానాన్ని మెరుగుపరిచి భవిష్యత్తులో బాలబాలికలు సర్వతోముఖ విజ్ఞానాన్ని కలిగించడం ఎలాగ అనే సమస్యపై ప్రతి కలలోనూ, విద్యావేత్తల మధ్యచర్చలు జరుగుతున్నాయి.

ఆలోచించడం నేర్చుకోవాలి

కొంతమంది అధ్యాపకయంత్రాలను ఉపయోగించాలని ప్రతిపాదిస్తున్నారు. పిల్లలకు ఎంత నేర్పాము అనే దానికంటే వారికి ఎంత అర్థమైంది అనేదే ముఖ్యం. పిల్లల బుర్రలలోకి ఎక్కువ విషయాలను కుక్కడం మన లక్ష్యం కాకూడదు. నేర్పే విషయాలను జీర్ణం చేసుకోగల శక్తిని, వారికి కలుగజేయాలి.

జ్ఞాపకశక్తి అనేది పరిమితమైనది కాదని పాఠశాలలో దానిని అభివృద్ధి చేసుకోవచ్చునని విజ్ఞాన శాస్త్రం మనకు తెలుపుతోంది. దినదినిట్టి మానవ మేధస్సుకున్న అపారమైన శక్తిని మనం ఇంకా ఎక్కువగా ఉపయోగించుకోవాలని తెలుపుతుంది. మన విద్యాబోధన విధానాన్ని మెరుగు చేయడానికిదే మార్గం.

పిల్లలు పాఠశాలలో విద్యార్థులే గాక, యీ ఆధునిక యుగానికి చెందిన వారనే విషయాన్నికూడ మనం గుర్తుంచుకోవాలి మ్యాకులో చెప్పే పాఠాలకంటే ఎక్కువ విషయాలనేవారు తెలుసుకుంటున్నారు. ఉదాహరణకు రేడియో, టెలివిజన్, సినిమా మొదలైనవి ఎలా వుంటాయో వారికి తెలుపుటకి రావడానికిముందే వారిలో చాలామంది చదవగలిగివుంటున్నారు బడిలో పాఠ్యక్రమాన్ని అనుసరించి మళ్ళీ మనం కొన్నిసార్లు విజ్ఞానం దశలవారీగా బోధింపబడాలని అనుకుంటున్నాము. కాని విజ్ఞాన శాస్త్రంలో కొత్త కనిపెట్టుబడుతున్న విషయాలు పాఠశాలలపై ఆధారపడివుండటంలేదు శాస్త్రీయ విజ్ఞానపు నిర్మాణాన్నే అని మార్చి వేసివున్నాయి. అందుచేతపిల్లలు ఆలోచించడం నేర్చుకోవాలి

నిపుణుల అభిప్రాయాలు

డి. ఎల్కొనిన్, వి. దవిదోవ్ అనే సోవియట్ విద్యావేత్తలు కూడా జరిపిన ప్రయోగాలను గురించి ఇలా చెప్పారు.

"పాఠశాలలకు ఆధునిక విజ్ఞానం అందుబాటులో వుండాలంటే విద్యా బ్యాసాన్ని గురించి మనకు పరోక్ష సిద్ధాంతం అవసరం.... పెద్దల ఉపదేశాలకంటే విజ్ఞాన సముపార్జనకు స్వతంత్ర శాస్త్రజ్ఞుని జ్ఞాన సముపార్జన క్రమంలో నేర్పుతుందనిభావించకూడదు మానవజాతి సమకూర్చిన సంస్కృతి నంతనూ పిల్లలు గ్రహిస్తారు. కాని వారు దానిని గ్రహించే క్రమం విధానానికి కొన్ని ప్రత్యేక మార్గాలున్నాయి. వారికి ఆ విషయాలను బోధించి వివరించవలసిన పాగిపోవచ్చు అని మేము జరిపిన పరిశీలనలు తెల్పుతున్నాయి"

ఎల్కొనిన్, దవిదోవ్‌లు, పంతీ ప్రకారం తల్పిన భాషాలు, కేవలం అంకెలకు పేట్లుగా ఆలోచించేటట్లు పోత్సహించే బోధనా పద్ధతుల్వారా పిల్లల మేధాశక్తిని పెంపొందించవ లేయవచ్చు. వని తెలుపుతున్నాయి. ఈ కొత్త పద్ధతిలో బోధింపబడిన పిల్లలు పాతపద్ధతిలో బోధింపబడిన పిల్లల కంటె మెరుగుగా వున్నారని ప్రయోగాలు రుజువు చేశాయి. పరిశీలనాశక్తి ఆలోచనాశక్తి, జ్ఞాపకశక్తి మాట్లాడే శక్తి వారిలో ఎక్కువ అయినట్లు కనబడింది

విజ్ఞాన శాస్త్రం తరితగతిని అభివృద్ధి చెందడంవల్ల విద్యాబోధన మరింత క్లిష్టం అవుతోంది. కాని ఒకవిధంగా అదిమాత్రం అవుతోందికూడ. అదిగంట మోగగానే స్కూలుకు పరుగెత్తే శాస్త్రజ్ఞులూ పరిశోధకులూ ప్రతి రోజూ కేడు కనిపిస్తున్నారు. యువకరం వారిని 21వ శతాబ్దపు పౌరులుగా తయారు చేయవలసినఅవసరాన్ని వారు ఎక్కువ దృష్టిపెడుతున్నారు.

ఆంధ్రా ఫౌండ్రీ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, మే 17

ఆంధ్రాఫౌండ్రీ ఉద్యోగుల సంఘం ఎన్నికలు యీ నెల 1 వ తేదీన బి.ఎస్.టి.యు సి ఆధ్వర్యంలో కార్యదర్శి శ్రీ డి. అచ్యయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ దిగువ పత్యులతో నూతన కార్యవర్గాన్ని సర్వసమ్మతంగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు జి. వంకటరెడ్డి-అధ్యక్షులు, డి. అచ్యయ్య, ఎం.నిజాముద్దీన్ ఉపాధ్యక్షులు, ఎస్. ఆర్. మల్లేశ్ ప్రధాన కార్యదర్శి, కె. బాబూ ఖాన్ సంయుక్త కార్యదర్శి మక్బూల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి, జి ఆర్ విఠాచారి కోశాధికారి

కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు వి. నరసిమ్మ, ఆలాఉద్దీన్, జగన్నాథం, వి. నాగేశ్వరాచారి, వి. వెంకయ్య, బూదయ్య, ఎన్.డి. రంగారావు ఎన్నికైనారు.

బిక్కిని వెంకటరత్నం అప్పీలు సుప్రీంకోర్టులో కొట్టివేత

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ మే 17

రామచంద్రపురం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎన్నికల వివాదంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చివతీర్పుపై శ్రీ బిక్కిని వెంకటరత్నం ప్రభృతులు చాలుచేసిన అప్పీలును సుప్రీంకోర్టు ఈ నెల 13న కొట్టివేసినట్టు తెలియవచ్చింది.

అప్పీలు దారులు తమ అపీల్ పిటిషన్‌లో రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ కోటాబాబాజీ సహకారసంఘాల రిజిస్ట్రార్ మ ప్రతివాదులుగా పేర్కొన్నారు.

ఈ బ్యాంకు ఎన్నికల వివాదంలో పై వ్యక్తులు చేసిన మూడు రిట్ పిటిషన్లను హైకోర్టు లోగడ కొట్టివేసింది.

యస్వాడ స్కూలు భవనాల నిధికై నాటక ప్రదర్శన

కరీంనగర్, మే 17

యస్వాడలో స్కూలు భవనాల నిర్మాణానికి సహాయంగా కరీంనగర్ పంచాయతీ సమితి సిబ్బంది ఇటీవల ఒక నాటకం ప్రదర్శించి, సుమారు 18000 రూపాయలు చేకరించారు. ప్రదర్శనానికి శాసనసభ్యులు శ్రీ వి. రాములు ప్రారంభోత్సవం చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న కరీంనగర్ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ఇ. గోపాలరావును ఆయన ప్రశంసించారు.

శ్రీయుతులు ఇ. గోపాలరావు, ఎస్. భాస్కరాచారి, డి. లక్ష్మణరావు కూడా ప్రసంగించారు. శ్రీ బాలయ్య వందన సమర్పణ చేశారు.

చక్కెర లైసెన్సింగ్ ఉత్తర్వు ఉల్లంఘించిన నేరానికి జరిమానా

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, మే 17

బద్వేల్ కాలూకా పోరుమామిళ్ళ గ్రామంలోని ఒక చక్కెరఅంగడి వ్యాపారస్థుడు ఆంధ్రప్రదేశ్ చక్కెర వ్యాపారస్థుల లైసెన్సింగ్ ఉత్తర్వును ఉల్లంఘించినందుకు, నందలూరు మొదటి తరగతి అడిషనల్ మేజిస్ట్రేట్ 750 రూపాయలు జరిమానా విధించారు.

పాక్ దురాక్రమణను ఖండిస్తూ కృష్ణా జిల్లా ముస్లిముల తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ మే 17

కృష్ణా జిల్లా సోషలిస్ట్ ముస్లిమ్స్ ముస్లిమ్ ప్రంట్ యిటీవల ఇక్కడ సమావేశమై పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ తీర్మానించినది

సమావేశానికి శ్రీ అబ్దుల్ అజీజ్ అధ్యక్షత వహించారు. దేశ రక్షణ కృషిలో పాల్గొని, ప్రభుత్వాన్ని సమర్థించవలసినదిగా ముస్లిమ్ లీగులందరికీ విజ్ఞప్తి చేశారు.

మ్యూనిస్టు స్వరూపాలు పాకిస్తాన్ పాలకుడుద్యోగపరాన్ని కూడా నిశితంగా విమర్శించారు.

శ్రీ శ్రీ వల్లం నరసింహారావు, పెళ్ళకూటి సుబ్బయ్యమ్మ ఉపన్యసించారు.

ఆ తరువాత పోటీపూట కాగవ అర్థ గారంటే యోగిపెమన మారథన్ చేశారు.

గుంటూరు, నెల్లూరు జిల్లాల నుండి కడపకు బియ్యం

రాష్ట్రప్రభుత్వం అనుమతించినట్టు కలక్టర్ ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, మే 17

ఆహార మండలాలు ఉన్నప్పటికీ, నెల్లూరు, గుంటూరుజిల్లాలనుండికడపకు బియ్యం దిగుమతిచేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వంనుండి అనుమతి పొందినట్టు కలక్టర్ శ్రీ వి. మదర్సన్ తెలిపారు.

బియ్యం తీసుకురావడానికి కడప జిల్లానుండి వర్తకులు ఆ జిల్లాలకు వెళ్ళినట్టు కూడా ఆయన చెప్పారు. కడపలోని ప్రభుత్వోద్యోగుల సహకార సంఘానికి నెల్లూరు నుండి వంటకుల బియ్యం రవాణాచేసుకోవడానికికూడా కలెక్టర్ అనుమతించారు ఆ బియ్యం ఇక్కడకు చేరాయి. ప్రభుత్వోద్యోగులకు పంచుతున్నారు.

ఈనెలకు గాను600 టన్నులబియ్యం సరఫరా చేసుకోవడం జరిగినదని. వచ్చే నెలలో మరి 500 టన్నులు రవాణా చేసుకోగలమనిఆయన అన్నారు. గుంటూరు కానీలాలలో ప్రజలకుకన్పించలేకుండా ఉండడానికి మొత్తం రెండువేల టన్నుల బియ్యం రవాణా చేసుకుంటామనీ, ఎట్టి పరిస్థితులలోనూ ఇబ్బంది కలగనీయబోమని కలెక్టర్ హామీ ఇచ్చారు

కడప, ప్రొద్దుటూరు పట్టణాలలో కార్డులద్వారా బియ్యం సరఫరా చేసే విషయాన్ని గురించి యోచిస్తున్నామని అవసరమైతే ఆ పద్ధతి ప్రవేశపెడతామని ఆయన అన్నారు.

తూప్రాన్‌లో బావులకు విద్యుచ్ఛక్తి

అర్యా,

మా గ్రామమునకు విద్యుచ్ఛక్తి 1957 మే నెలలో వచ్చినది. అప్పుడు విద్యు

తూర్పు పాకిస్తాన్ తుపాను బీభత్సంలో 10 వేల మంది మృతి

50 వేల పశువుల మరణం

ఢాకా, మే 17 (ఎ. ఎఫ్. పి)

తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవల సంభవించిన పెనుతుపాను తీవ్రత్వంలో మరణించినవారిని గూర్చి మరికొంత అధికార సమాచారం ఇక్కడకు చేరడంతో మరణించినవారి సంఖ్య అధికారికంగా 5492 వరకు పెరిగినది.

ఇంకా పూర్తి వివరాలు ఇక్కడకు చేరడంతో మృతుల సంఖ్య 10 వేల వరకు పెరుగవచ్చునని భీతి చెందుతున్నారు

మరొక 4017 మంది మరణించినట్లు విన్న సమాచారం అందినదని తూర్పు పాకిస్తాన్ అధికార ప్రతినిధి గతరాత్రి చెప్పారు ఒక్క బరిసాల్ జిల్లాలో ఇంత వరకు 4692 మంది మరణించినట్లు ధృవీకరించారు. ఈ జిల్లాకు ఇంకా ఇతర ప్రాంతాలతో రాకపోకలు ఏర్పడలేదు. ఎక్కువ ప్రాంతం ఇంకా నీళ్ళల్లోనే మునిగి ఉన్నది. నీరు తీయడంతో ఇంకా ఎక్కువ శవాలు బయటపడవచ్చునని తెలుస్తోంది.

తుపాను అనంతరం వచ్చిన ఉప్పెనలో కనీసం 50 వేల పశువులు మరణించాయి.

కాకినాడకు రోటరీ గవర్నర్ రాక

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ, మే 17

216 జిల్లా రోటరీ గవర్నర్ (శ్రీ) జోసాలాల్ డి విమద్‌లాల్ ఈ నెల 21న ఇక్కడికివచ్చి పాయింట్రం స్థానిక సూర్యకళా మందిర్‌లో జరిగిన రోటరీక్లబ్ వేడుకల విందు సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రోటరీక్లబ్ అధ్యక్షులు (శ్రీ) కె. ఎస్. రాజు అధ్యక్షత వహించారు రోటరీ సభ్యులు (శ్రీ) పి. కృష్ణమూర్తి కార్యదర్శి కూడా కళాశాలకు హాజరయ్యే వక్తల సంఖ్యాధిక్యతను రోటరీ గవర్నర్ దృష్టికి తెచ్చారు. సమావేశ అధ్యక్షులు (శ్రీ) కె. ఎస్. రాజు క్లబ్ వార్షిక జరిగిన కృషిని పొందించి ప్రసంగించారు

సమావేశానికి హాజరైన ప్రముఖులలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ (శ్రీ) ఎం. అవధుల్లా, ఆంధ్రా పాలీటెక్నిక్ ప్రిన్సిపాల్ (శ్రీ) పి. హెచ్. ఎస్. బి శర్మ డాక్టర్ పి ఎస్ రాజు, (శ్రీ) జమ్ము సత్యనారాయణరావు రంగరాయ మెడికల్ కాలేజి ప్రొఫెసర్ డాక్టర్ డి గోపాలస్వామి కలరు. (శ్రీ) ఎస్. వీరభద్రరావు వందన సమర్పణ చేసారు అంతకుముందు రోటరీ గవర్నర్ (శ్రీ) విమద్‌లాల్ తమ ప్రసంగంలో రోటరీక్లబ్ అంతర్జాతీయ సేవా సంస్థగా పాటించిన పేరు ప్రఖ్యాతులను ప్రస్తావించారు. - కాకినాడ రోటరీక్లబ్ సభ్యులు చేస్తున్న కృషిని అయన ప్రశంసించారు.

విజయవాడ కౌన్సిల్ సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ మే 17

కొత్త మునిసిపాలిటీల చట్టం అమలులోకి వచ్చిన తరువాత విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ తొలి సమావేశం (శ్రీ) ఎస్ ఎం ఎస్ ఖుద్దూస్ అధ్యక్షతన యీ నెల 15వ తేదీన జరిగినది.

కౌన్సిలర్లు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు కాపు సమాజ సభ్యులు (శ్రీ) టి. ఎస్. రామారావు (శ్రీ) పి. శ్రీరామమూర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కాబోయే కమ్యూనిస్టు సభ్యులు కౌన్సిలర్ సభ్యులు (శ్రీ) టి. పోతరాజు రక్షణ నిరోధక చట్టం క్రింద నిర్బంధంలో ఉన్నందువల్ల సభకు హాజరుకాలేదు.

మునిసిపల్ కౌన్సిలర్లు డాక్టర్ ఎం. విశ్వనాథరావు (శ్రీ) పి. వి. రాఘవయ్య మాతన సభ్యులకు స్వాగతం చెప్పారు.

పట్టణాభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచడంలో, అటు ప్రభుత్వానికి, ఇటు మునిసిపల్ కౌన్సిళ్ళకు మధ్య సమన్వయం పటిష్టపరచడానికి యీ కొత్త ఎగ్జిక్యూటివ్ కమిటీలను ఏర్పాటు చేశారని, డాక్టర్ చలపతిరావు అన్నారు. కొత్త మునిసిపాలిటీల చట్టాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయవలసినదిగా సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పట్టణంలో నీటివసతిగా వర్షాభావ స్థితిని గూర్చి పెక్కు సభ్యులు నిశితంగా విమర్శించారు. కాబోయే మెయిన్‌లు వేసిన చోట గోతులను కూడా పూడ్చలేదని, నీరు లభ్యంకాని ప్రాంతాలకు లారీలలో నైనా నీరు సరఫరా చేయడం లేదని వారు విమర్శించారు. నీటి సరఫరా పరిస్థితిని మెరుగుపరచడానికి కృషి చేయగలరని కార్యదర్శి (శ్రీ) రవీంద్రవాధ్వా హామీ ఇచ్చారు.

ఆ తరువాత ఎజెండా అనుసరించి కౌన్సిల్ కార్యక్రమం జరిగినది. శ్రీ డి. సుబ్బారావయ్యను రైల్వే కన్సల్టేటివ్ కమిటీకి నామినేటి చేశారు.

18 ఏళ్ళలోపు వయస్సు వారు పగటి సినిమా ఆటలు చూడకూడదు

నిషేధం విధించే విషయంపై ఫిలిం సలహాసంఘం యోచన

న్యూఢిల్లీ, మే 17 (పి టి ఐ)

పూర్వనిర్ధారితమైన ఫిలిం సలహాసంఘం లేదు అక్కడ సమావేశమైనప్పుడు ఫిలిం పరిశ్రమపై పన్నుల భారాన్ని పరిశీలిస్తుంది

వినోదపుపన్ను, ఎక్కువ మంది ప్రేక్షకులు రాకపోవడం వల్ల వచ్చే ఆదాయంగురించిన సమాచారాలను సిద్ధపరచే విషయంపై కూడా సంఘం చర్చ జరుపుతుంది.

ఫిలిమ్ విచారణసంఘం సూచించినట్టు ఫిలిం కౌన్సిల్ నిర్మాణాన్ని గురించికూడా ఈ సమావేశంలో పరిశీలన జరుగుతుంది

18 సంవత్సరాలకు తక్కువ వయస్సుగల విద్యార్థులు మధ్యాహ్నపు ఆటలను చూడకుండా నిషేధం విధించే విషయాన్ని, సినిమా థియేటర్లు పునర్నిర్మాణానికి అయే ఖర్చులను అప్పుకం పన్ను చట్టం కిందట మినహాయింపు మొత్తంగా కావించే విషయం కూడా పరిశీలనకు వస్తుంది

సమాచార ప్రసార శాఖ మంత్రి (శ్రీమతి ఇందిరాగాంధీ సంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

కాకినాడలో పిఠాపురం జ్యోతిష్కునికి ఘనసన్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ, మే 17

పిఠాపురానికి చెందిన ప్రముఖ జ్యోతిష్కుడు ప్రొఫెసర్ ఎన్. బి. గిరికి ఇటీవల ఇక్కడ ఘనసన్మానం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (శ్రీ) కె ఎస్. అనంతరామన్, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ (శ్రీ) అరదుల్లా పయీద్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు (శ్రీ) పి. కె. రెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు (శ్రీ) ఎస్. బి పి. కె. సత్యనారాయణరావు, శాసనసభ్యుడు (శ్రీ) యం. వీరభద్రరావు, ప్రిన్సిపల్ సబ్ జడ్జి (శ్రీ) పి. రామచంద్రరాజు, మత్స్య పరిశ్రమ శాఖ డైరెక్టర్ (శ్రీ) టి. రామమోహన్‌రావు పెక్కు మంది అధికారులు అధికారులు కలరు. (శ్రీ) యుతులు డి. అప్పారావు డి. గోపాలరావుల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

జోగిపేట లేబర్ కాంట్రాక్టు సంఘ ఎన్నికలు

జోగిపేట, మే 17

జోగిపేట లేబర్ కంట్రాక్టు సహకార సంఘ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. (శ్రీ) అంబటి వెంకయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

లేజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు (శ్రీ) ఎస్. లక్ష్మీరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు (శ్రీ) ఎస్. చంద్రయ్య అర్బన్, సహకార సంఘాల ఇన్‌స్పెక్టర్ (శ్రీ) షేక్ హైదర్ ప్రభృతులు ప్రసంగించారు.

మాతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయారు.

(శ్రీ) అంబటి వెంకయ్య (అధ్యక్షుడు) (శ్రీ) బి. గాలయ్య (కార్యదర్శి), (శ్రీ) డి రాములు (కోశాధ్యక్షుడు), (శ్రీ) యుతులు (శ్రీ) గాలయ్య, అతులు గయ్య, వాజం పాయి ఎస్. మహాన్ (సభ్యులు).

దురాక్రమణ ప్రతిమటనకు ప్రభుత్వచర్యలకు మద్దతు

భారత సేవక్ సమాజ్ అనంతపురంశాఖఅభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)

అనంతపురం మే 17

కచ్ రాణ్ ప్రాంతంనుండి పాకిస్తాన్ దురాక్రమణ దారులను తరిమివేయడానికి ప్రభుత్వం జరిపే చర్యలను ప్రజానీకం సమర్థించాలని ఈనెల 14న, జిల్లా భారత సేవక సమాజం యాజమాన్యం క్రింద లలిత కళాపరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సభ్యులకు ఉపన్యాసకులు దేశ ప్రజలను ఉద్బోధించారు. ప్రభుత్వ కళాశాల చరిత్ర శాస్త్రాధ్యక్షుడు (శ్రీ) ఎ. నరసింహారావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు, (శ్రీ) జి. వరాలిపన్ మితవాద కమ్యూనిస్టు పార్టీ తరపున ప్రసంగిస్తూ అమెరికా బ్రిటిష్ సామ్రాజ్య వాదులు పాకిస్తాన్ పట్ల అనుసరిస్తున్న పైఖరిని నిశితంగా విమర్శించారు. రాష్ట్ర పి ఎస్ పి. కార్యదర్శి (శ్రీ) ఎం. రామచంద్రరావు చైనా, పాకిస్తాన్‌కు వత్తాసుగా ఉన్నందుకు నిరసించారు. ఈ సందర్భంలో ప్రభుత్వ చర్యలను తీవ్రతరం శుద్ధిగా సమర్థించాలని (శ్రీ) యుతులు ఇటీ ఐయ్య, ఎస్. సుబ్బారెడ్డి, గోపిబాబ్ మాన్యం క్రింద లలిత కళాపరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సభ్యులకు ఉపన్యాసకులు దేశ ప్రజలను ఉద్బోధించారు. ప్రభుత్వ కళాశాల చరిత్ర శాస్త్రాధ్యక్షుడు (శ్రీ) ఎ. నరసింహారావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో జిల్లా భారత సేవక్ సమాజం అధ్యక్ష కార్యదర్శులైన (శ్రీ) పి. హనుమంతప్ప, (శ్రీ) పి. కె. సేతు మాధవన్ అతిథులకు స్వాగతం చెప్పారు.

రాజ్యాంగం పట్ల శ్రీ శ్రీప్రకాశ అసంతృప్తి

వారణాసి మే 17 (పి. టి ఐ)

ప్రజాస్వామిక వ్యవస్థను పటుతరం చేయడం అవసరమని మహారాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ అన్నారు ఈ విధంగానైనా ప్రజాస్వామిక వ్యవస్థ జరిహీనపడితే ఫలితం అరాచకమేనని "ప్రజాస్వామ్యం సామాన్య మానవుడు" అనే అంశంపై ప్రసంగిస్తూ ఆయన అన్నారు

మన రాజ్యాంగాన్ని బ్రిటిష్ పద్ధతిలో రచించారని ఆయన అసంతృప్తి ప్రకటించారు.

సమూహ ఉపన్యాసాలలో భాగంగా సాంస్కృతిక సంఘంవారు ఏర్పాటు చేసిన ఈ గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

గోరఖ్‌పూర్‌లో ట్రైయిన్ ఆపి నలుగురిపై అలరిమూక దౌర్జన్యం

గోరఖ్‌పూర్, మే 17 (పి టి.ఐ)

బీహార్ ప్రాంతంలో ఒక గుంపు ఒక ట్రైయిన్‌ను ఆపి, అందులోనుండి నలుగురు వ్యక్తులను కైటికి ఈడ్చి ముగురిని చంపారు. మరొకరిని తీవ్రంగా గాయపడటం జరిగింది.

సంఘటన జరిగిన చోటనుండి మైలు దూరంలోని దోమినగడ్ స్టేషన్‌వద్ద మృతులకు సేవలాలు దొరికాయి, గోరఖ్‌పూర్ స్టేషన్‌కు ఇది మూడు మైళ్ళ దూరంలో ఉంది

పై సంఘటనలో చంపు మృతవర్గాలకు సంబంధం ఉన్నదని 18వ మందిని అరెస్టు చేశారని తెలుస్తున్నది.

ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని అధికార వర్గాలవారు చెబుతున్నారు.

తగు రక్షణ చర్యలు చేపట్టి, జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ప్రకటించారు తగినవరకు తగ్గినదని మేజిస్ట్రేట్ (శ్రీ) మొహియుద్దీన్ అహ్మద్ అన్నారు.

పట్టణ పరిసరాలలో కూరగాయల పెంపకం

కేంద్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక పథకం

న్యూఢిల్లీ, మే 17 (పి టి ఐ)

పట్టణ ప్రజల అవసరాలను ఎదుర్కొనడానికై దేశంలోని 40 పట్టణాల పరిసరాలలో కూరగాయలు బాగా పండించడానికి ఉద్దేశించిన ఒక పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నది

కూరగాయల పాంద్రవ్యవసాయానికి దేశంలో 10 లక్షల యకరాల భూమి అవసరమౌతుందని హోమక అహారం పై నిపుణులు సూచించిన విధంగా మనికి రోజుకు 10 ఔన్సుల శాతం వరపరాయిగూడానికి పీలు తగలగుటంని కేంద్ర వ్యవసాయ సూత్రిత్వశాఖ అంచనా వేసినది.

చినకొండూరులో కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టుపార్టీల అభ్యర్థులనామినేషన్లుదాఖలు

హైదరాబాద్, మే 17 (ఎ ఎన్. ఎస్)

నల్లగొండ జిల్లాలోని చినకొండూరు నియోజక వర్గం నుండి రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఉపఎన్నికలో మొత్తం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

నామినేషన్లు దాఖలు చేసిన వారిలో కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టుపార్టీల అభ్యర్థులు ఉన్నారు

వారి పేర్లు జి. కె. జగన్మోహనరెడ్డి (జతివాద కమ్యూ) (శ్రీ) కొండా లక్ష్మణ్ (కాం) (శ్రీ) వి. బాలకేశయ్య (కాం) (శ్రీ) యుతులు రామ్‌రెడ్డి, పి లక్ష్మణరెడ్డి (వీరుభయులు మితవాద కమ్యూనిస్టులు).

నామినేషన్ల ఉపసంహరణకు మే 22 వరకు గడువుఉన్నది. అవసరమైతే జూన్ 13 నాడు పోలింగ్ జరుగుతుంది.

గురువారరెడ్డి అనే కమ్యూనిస్టు సభ్యుని ఎన్నికకెల్లదని ట్రిబ్యునల్ ప్రకటించినందున ఈ ఉపఎన్నిక అవసరమైనది.

గుంటూరుజిల్లాలో పత్రికా విలేకరుల పర్యటన

గుంటూరు, మే 17

గుంటూరు జిల్లా పత్రికా ప్రతినిధుల బృందం జిల్లాలోని వివిధ ప్రాంతాల పర్యటన కార్యక్రమంలోని మొదటదశ గత 11వ తేదీన ప్రారంభమై రెండు రోజులు సాగింది.

పత్తెనవల్లి మీదుగా గురజాల, మాచెర్ల గ్రామాల పంచాయతీ సమితి కార్యాలయాలను సందర్శించి, మధ్యాహ్నం 12 గంటలకల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్టు చేరాం.

పిడుగురాళ్ళలోని (శ్రీ) స్వామి రామతీర్థ సేవాశ్రమంలోని (శ్రీ) సేవతీర్థస్వామి వారిని విలేకరులు దర్శించారు.

అనంతరం గురజాల సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షులు (శ్రీ) కె. రామదాసు, బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి (శ్రీ) ఎం. గోపాల రామరెడ్డి విలేకరుల బృందానికి సమితి పరియాలో జరుగుచున్న వివిధరకాల అభివృద్ధికార్యక్రమాలను తెలియజేశారు.

ప్రాథమిక విద్యాభివృద్ధికి గ్రామీణులు విశేషాభిప్రాయపడి, ఇది చాలా అనందించదగిన అంశమని ఆయన అన్నారు.

అనంతరం మాచర్ల మీదుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు చేరాం. సాయంకాలం ప్రాజెక్టు పరియాలోకాన్ని సందర్శించారు. అనంతరం విశేషాలను అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు తెలియజేశారు.

సిమ్మట అత్యంతపెద్ద రూపాలగల నాగార్జున కొండమీద నున్న మ్యూజియంను చూడాం బౌద్ధ చిహ్నాలు మనోజ్ఞ విమలాత. అనంతరం మనకు పూరిగా ప్రాజెక్టు చేరుకొని మర్నాడు ఉదయం మాచర్ల సమితి ప్రాంతంలో పర్యటించాం.

మాచర్ల పర్యటనలో, దూరాన అటవీప్రాంతంలో గల ఎత్తిపోతల జలపాతాన్ని గూడ సందర్శించాం అత్యంత పరిస్థితులను చూచి విచారించని వ్యక్తి ఉండరు.

అక్షరాలు దుబారా ఖర్చు చేయటానికి కలవడ్డ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గత పాతిక సంవత్సరాలుగా ఎందుకు నిర్లక్ష్యం చేసిందో దురూహ్యం.

మాచర్ల సమితి కార్యాలయంలో పి డి ఓ. (శ్రీ) సాంబశివ్య పత్రికా విలేఖరుల గోష్ఠిలో చాలా విశేషాలను తెలియజేశారు, పిమెంటు ఫ్యాక్టరీని సందర్శించాం. ప్రఖ్యాత చిత్రకారులు (శ్రీ) గుర్రం మల్లయ్య మ్యూజియం నిర్మాణానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకాంశాలను వివరించారు. రాత్రికి పరసరావుపేట చేరుకొన్నారు. మరుసాడు పూర్తిగా ఈ సమితి అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాం. లింగం గుంటలోని చేనేత వస్త్రాల చేనాన్ని దర్శించాం. అంతకు పూర్వం సమితి కార్యాలయంలో (శ్రీ) రావు ప్రత్యేక సమావేశంలోని సమితి సిబ్బందిని మాకు పరిచయంచేశ అత్యంత అభివృద్ధి కార్యక్రమాల సమీక్షసమావేశం జరిపారు.

ఇక్కడితో మా పర్యటన కార్యక్రమంలోని మొదటదశ పూర్తియింది.

విలేఖరుల బృందం పలాపా పలాపా తేడీలలో ఆయా పంచాయతీ సమితులకు 'స్టడీ టూర్'లో వస్తున్నారని మూడు నాలుగు రోజులు ముందుగానే ఆయా సమితుల కార్యాలయాలకు తెలియచేసినా పరసరావుపేట మాచెర్ల, వాచెండ్ల పంచాయతీలలో విలేఖరులు చాలా అసంతృప్తివెల్లడించారు. కొన్ని సమితులలో పి డి ఓలు లేక అధ్యక్షులూ లేరు. అంటా హైదరాబాద్ తుకాం! (వ్యా.సి.)

పిలిప్పీన్స్‌కు భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, మే 17 (పి.టి.ఐ)

ఫిలిప్పీన్స్‌లో పదిరోజుల పర్యటనకు గాను లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుమ్ సింగ్ నాయకత్వంలో భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఒకటి పేడక్కడినుండి మనిలు బయలుదేరి వెళ్ళనది.

రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీమతి వయలెట్ అలువా (శ్రీ) లోక్‌నాథ్ మిశ్రా, శ్రీమతి రామ్‌దులారీసిన్హా (శ్రీ) గ. హెచ్. పోబావెన (శ్రీ) విశ్రామ్‌ప్రసాద్, లోక్‌సభ కార్యదర్శి (శ్రీ) ఎస్. ఎల్. షాక్‌ధేర్ సభ్యులు.

గనులూ, ఖనిజ పారిశ్రామిక చట్టాల సవరణ

న్యూఢిల్లీ, మే 16

1957వ సంవత్సరపు గనులూ ఖనిజాల ప్రమాణీకరణ, అభివృద్ధి చట్టాన్ని 1960వ సంవత్సరపు ఖనిజ పారిశ్రామిక రాయితీ నియమావళిని సవరించాలని గనులూ ఉక్కు మంత్రిత్వశాఖ నిర్ణయించింది.

ఖనిజ పారిశ్రామిక సలహా మండలి సమావేశం చేసిన విధాన్యాల మేరకు యీ సవరణలు జరుగుతాయి. ఖనిజ పరిశ్రమాభివృద్ధికి అడ్డంగావున్న నియమావళిని సరళం చేయడమే యీ సవరణల ప్రధానోద్దేశం.

కాంగ్రెస్‌లోనిమ్యూనిస్టులు ప్రవేశించారని ఆరోపణ

(ట్రిచూర్, మే 17 (పి. టి. ఐ)

కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి ప్రవేశించారని రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం కమ్యూనిస్టులు బహిరంగంగా పని చేశారని కేరళ కాంగ్రెస్ అధ్యక్షులు (శ్రీ) కె. ఎం జార్జి నేడు ఆరోపించారు.

అధికారంలో ఉన్న పార్టీలోకి యీ విధంగా కమ్యూనిస్టులు ప్రవేశించడం దేశ భద్రతకే ముప్పుఅని ఆయన అన్నారు.

కేరళ కాంగ్రెస్ పార్టీ వర్షవర్ధన సమావేశంలో మాట్లాడుతూ, కేరళలో రాష్ట్రపతి పరిపాలనను త్వరలో వ్యక్తి చేసి, తిరిగి ఎన్నికలు జరపాలని (శ్రీ) జార్జి అభ్యర్థించారు.

వరంగల్ పట్టణంలో మంచినీటి కొరత

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, మే 17

వరంగల్ పట్టణంలో గడచిన నెల రోజులనుండి మంచినీటికొరత తీవ్రంగా వుంది. ప్రతి ప్రాంతంలోను పైపుకనెక్షనులు వున్నచోట ప్రజలు లోతైన గోతులు తవ్వుతున్నారు. పైపుకనెక్షనులు వల్లపు ప్రాంతంలో ఏర్పాటు చేయడంవల్ల కుళాయిలలో నీరు రాగలదని వారు భావిస్తున్నారు, కాని జారీ కృషి ఫలప్రదం కాలేదు.

పురపాలక సంఘాధికారులకు స్థానిక వ్యవహారాలశాఖకు మంచినీరు దొరకని పరిస్థితులద్వారా నీటి పరిస్థితి తీవ్రతను వెంటనే పూర్తి చెయించాలని పలుమార్లు విజ్ఞప్తులు చేశాం.

కాని మంచినీటి సరఫరా పథకాన్ని పూర్తిచేసే విషయంలో ఎటి కృషీ జరగలేదు. గోవిందరాజులు చెరువువద్ద కట్టిన రిజర్వాయరు పట్టణ ప్రజల నీటి అవసరాలను తీర్చలేని స్థితిలో వుంది. వీధిపై పుల నీటి వినియోగ ప్రమాణాన్ని గుర్తించకుండా పురపాలక సంఘాధికారులు ఎక్కువ పైపుకనెక్షనులు ఇవ్వడంవల్ల పట్టణంలో నీటికొరత తలెత్తినట్టు తెలుస్తుంది.

ఆర్. టి. సి. బస్సు ప్రమాదంలో 8 మందికి గాయాలు

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, మే 17

ఆర్. టి. సి. బస్సు డ్రైవర్ కండక్టరుతో సహా మొత్తం ఎనిమిది మంది ప్రయాణికులు, బస్సు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన ములుగ్, హనుమకొండరోడ్డు దగ్గర ఆర్. టి. సి. బస్సు వంతెనను ఢీకొనినందువల్ల ఈ ప్రమాదం తటస్థించింది. బస్సు లోపల కూడా ప్రయాణికులున్నారు.

బస్సు పూరిగా నష్టంకలిగింది పోలీసులు డ్రైవర్ పై కేసుపెట్టి దర్యాప్తు జరుపుతున్నారు.

గాయపడినవారిని ఎ. జి. ఎం. హాస్పటల్‌లో చేర్చారు.

శాంతో డొమింగోలో తీవ్ర పోరాటం

పౌరులు గాయపడిదిక్కులేక వీధుల్లోపడున్న పరిస్థితి

శాంతో డొమింగో, మే 17 (రాయిటర్)

శాంతో డొమింగో లోని ఉత్తర విభాగంలో విధి నిధినా టాంకులు శతఘ్నులతోముమ్మరంగా పోరాటం సాగుతున్నది

"రాజ్యాంగరీత్యా నిర్వహిస్తున్న ప్రభుత్వ అధ్యక్షుడు కర్నల్ ఫ్రాన్సిస్కో మనో పవజానికి చెందిన సైనికులు తిరుగుబాటువర్గానికి చెందిన జనరల్ ఎలియాస్ వెస్సిన్ పక్ష సైనికులను చుట్టుముట్టి నట్టు కనిపిస్తున్నది.

తిరుగుబాటు సైనికులు చాలామంది ఒక స్థావర కాటక వద్ద చిక్కుపడి పోయినట్టు వార్తలు వస్తున్నాయి రెండు సైన్యాల మధ్య పోరాటం ఫలితంగా చాలా మంది పౌరులు గాయపడడమో మరణించడమో జరుగుతున్నది. ఇలా గాయపడిన పౌరులను చూసే దిక్కులేని పరిస్థితి నెలకొనివుంది.

స్థానిక రెడ్ క్రాస్ సిబ్బంది కూడా పంగ్రాం హాంబానికి వెళ్ళ లేక పోతున్నారు.

వెస్. ఇండియన్ కుటుంబాలు కొన్ని అంగికన్ చర్చిలో చిక్కుపడి పోయినట్టు బ్రిటిష్ దౌత్య ప్రతినిధి జాల్పోర్ కాంప్ బెల్ రాయిటర్ విలేకరికి చెప్పారు.

విద్యుదాఘాతం వల్ల సున్నం చేస్తున్న వ్యక్తి మృతి

హైదరాబాద్ మే 17 (ఏ యన్ యస్)

భద్రప్ప అను ఒక కార్మికుడు హైదరాబాద్ ఓల్డ్ రోడ్‌లో గల రెడ్డి హిస్టల్ భవనానికి సున్నం వేస్తుండగా విద్యుదాఘాతంవల్ల మరణించాడు.

సున్నం వేయడానికి ఉపయోగించిన పద్ధతిలో విద్యుత్తుకి తీగలలో చిక్కుకోవడంవల్ల విద్యుదాఘాతం కొట్టినదని తెలుస్తున్నది

పోలీసులు విచారణజరిపి ప్రమాదం వల్ల మరణించినట్లు నిర్ణయించిన తరువాత కార్మికుని మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

ఎల్లారెడ్డి తాలూకా గ్రామంలో పురాతన 93 నాణెములు లభ్యం

ఎల్లారెడ్డి మే 17

ఎల్లారెడ్డి తాలూకా జుక్తి కాలనీ పరిధిలోని ఒక మంగళి కి తిప్పిడి చేలు తగిలగా 93 రాగి నాణెములువున్న మట్టిపాత్ర బయల్పడినది ఈ విషయం ఎల్లారెడ్డి తహసీల్దార్‌కు తెలుపబడినది అధికారులు నాణెములువున్న మట్టిపాత్రను వశపరచుకొన్నారు ఈ నాణెములపై నాణేల పై అహ్మద్ షాహ్ అలంగీర్ షా పవ్ సంవత్సరం 1120 11[illegible] అని ముద్రించబడినవి ఇంతకన్నా పూర్వకాలపు నాణెములుకూడా వీటిలో వున్నవి.

మొలలను అణచివేసే కొత్త విధానం

దురదను పోగొట్టి—త్వరితంగా నొప్పిని నివారించును

వ్రణవరమంగా, విశ్లేషణం ఒక కొత్త కొనరమను కనిపెట్టినది. దానికి నొప్పి లేని కొత్త విధాన మెంబరు అనుమతిను, దురదను నెత్తుకు కాదనను పెరిపి, నొప్పిని పోగొట్టుటకు ఆశ్చర్యకరమైన శక్తి గలదు. రాష్ట్ర వర్తమానయందు కోరదగు ఈ విధాన బయాన్ని వదనిపని — నొప్పి, దురద తగ్గగానే నివారించినది. పెద్దగా నొప్పి పోవుతున్నవారు మెంబరు ఉదగి పోవుట వంటివారిందరి.

అన్నిటిని మించిన ఆశ్చర్యకరంగా నివారుపేదవగా 10-20 నిళ్లమంది నిలవున్న వ్యాధుల వందరుగురి ఈ నివారణ పరిలియున్నది.

ఈ కనుక్కుట, ఒక కొత్త నివారణపద్ధతిని ఉపయోగించి ఒక లోతుపడ్డదిగల పరిగారమ వంత కనిపెట్టినట్టిది. ఈ కొత్త నివారణ పద్ధతి అయిదేళ్ల మెంబరు పూర్తిగా పరిక్షణకు లభినది. ఇది పేరు ప్రపంచపేస్ హెచ్ మెంబరు పూర్తిగా అదని పేరుబుక్ కోడ అనికో పాలు ప్రపంచపేస్ హెచ్ ఉద్రవకరి పాటిని నొప్పి లేకుండా తొలిగించివేస్తుంది.

మీరు మూలవ్యాధిపై బాధపడుతున్న ఉపశమన ప్రపంచపేస్ హెచ్ గురించి ఉచిత రిప్పు పుస్తకం కొరకు (ఇంగ్లీషు తెలుగు భాషలలో లభించును) వ్రాసి ఈ చిరునామాకు వ్రాయండి — డిపార్ట్‌మెంట్ 74 బ్రాంచ్ పేపర్స్ అండ్ కం బిసిపెల్ పోస్టు బాక్స్ నం 978, బొంబాయి - 1

ప్రపరేషన్ హెచ్ రాష్ట్రీక మాత్రమే

BJ/BBC 7 TEL

ఉత్సాహం, ఉల్లాసం కలిగించేది అంటేనే కాఫీ,
దానిలో ఎన్నుకునేది

బ్రూక్ బాండ్ కాఫీ

ఇతరమైన వాటికంటే బ్రూక్ బాండ్ విశేషమైనదనడానికి కారణాలేమిటి? బ్రూక్ బాండ్ కాఫీ పొడి పొట్లం విప్పండి. మీకే తెలుస్తుంది. కాఫీ విత్తులను అప్పటికప్పుడే వేయించి తయారుచేసినట్టి కమ్మని నుంచివాసన వేస్తుంది.

ఏరికోరి కూర్చిన మేలిరకం కాఫీ విత్తులే బ్రూక్ బాండ్ కాఫీ పొడి తయారులో ఉపయోగించబడుతున్నవి....తర్వాత ఆ కమ్మని వాసన తగ్గకుండా గాలి చొరని సెలిఫాన్ సంచులలో శాస్త్రీయ పద్ధతులపై ప్యాక్‌చేయబడుతుంది. ఇప్పుడే బ్రూక్ బాండ్ కాఫీని ప్రారంభించండి....ఆ తాజా, కమ్మని వాసనే శాశ్వతం చేసుకోండి.

మీరూ, బ్రూక్ బాండ్ కలిసి కప్పు మంచి కాఫీ తయారు చేయగలరు.
ఎల్లప్పుడూ తాజాగావుండి కమ్మనివాసన కలిగి ఉండేదానిని రుచిచూడండి.

రష్యా సోషలిస్టు దేశం కాదట

ఆసియా, ఆఫ్రికా మహాసభ సమావేశంలో చైనా ప్రతినిధివాదన

బిన్నెబా, ఆల్జీరియా మే 17 పిటిఐ

చైనా ప్రతినిధి నేడు ఆసియా-ఆఫ్రికా ఐక్యతా మహాసభ రాజకీయ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ రష్యా అసలు సోషలిస్టు దేశమేనా అని ప్రశ్నించారు.

అమెరికా ఐక్యరాజ్యసమితిని జాతీయం చేయడానికి ప్రయత్నించడం మానుకోవాలని అమెరికా చర్యలను విమర్శిస్తూ రష్యా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించినది

ఆసియాలో సైనిక ఒప్పందాలను ఖండించాలని భారత ప్రతినిధి చేసిన సూచనను ముప్పయిలా ఉప సంఘం అంగీకరించినది

ఆసియా-ఆఫ్రికా సంస్థ శాశ్వతమైనదే కేరియట్ లో ఈజిప్టుకు చెరు కోవాలన్న చైనా ప్రతిపాదన వోటింగ్ లో చిగిలోయినది ఘనాకు ఈ సంఘంలో సభ్యత్వం లభించినది

ఈ సమావేశంలో చైనా మంగోలియా ప్రతినిధుల మధ్య వాగ్వివాదం చెలరేగినది. ఈ వాగ్వివాదంలో చైనా ప్రతినిధిని మంగోలియా ప్రతినిధిని "దొంగ" అని సంబోధించారు.

ఐదవ ఆఫ్రో ఆసియా సభ్యత్వ పెకింగ్ లో జరపాలన్న వ్యవస్థీకరణ ఉప సంఘం చేసిన తీర్మానాన్ని మార్చించడానికి, భారతదేశం అలీన రిపబ్లిక్ ప్రతినిధి వర్గాలు ప్రయత్నిస్తున్నవి.

మధ్యప్రాచ్య దేశాలలో పర్యటనకు 19 న ఉపరాష్ట్రపతి పయనం

న్యూఢిల్లీ, మే 17 (పి.టి.ఐ.)

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ మధ్యప్రాచ్య దేశాలలో సుహృద్భావ పూర్వక పర్యటన జరిపే నిమిత్తం ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఈనెల 19వ తేదీన ఇక్కడ బయలుదేరుతారు.

కువైట్, సౌదీ అరేబియా, జోర్డాన్, టర్కీ, గ్రీస్ దేశాలలో మొత్తం మూడు వారాలపాటు ఆయన పర్యటన జరుపుతారు.

ఆ దేశాల ప్రభుత్వాధినేతలతోటి, ఇతర నాయకులతోటి సమావేశమై వారిని పరిచయం చేసుకోవాలనే తమ ఆకాంక్షనీ అంతకుమించి మరే కార్యక్రమ సాధనకూ కాదు ఈ పర్యటన జరపడంలేదని డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు అన్నారు.

ఇండియాతో ఆ దేశాలకు సంబంధించిన సమస్యలపై ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలియపరచుకోవడానికి అవకాశముండే వస్తున్న సాంస్కృతిక సంబంధాలను పటిష్టపరచడంలో మరో అధ్యాయ ఉపక్రమణకూ ఈ పర్యటన ఉపకరించగలదని భావిస్తున్నాను..

సైగాన్ సమీపంలో 11 విమానాల ధ్వంసం

వేర్పాటు సంఘటనలో ఆరుగురి దుర్మరణం

సైగాన్ మే 17 (రాయిటర్)

సైగాన్ వైమానిక స్థావరం వద్ద నేడు వేర్పాటు సంఘటనలో ఆరుగురు వ్యక్తులు మరణించడం జరిగింది 35 మంది గాయపడ్డారు ఇందులో 15 మంది పరిస్థితి ప్రమాదంగా ఉన్నది

11 అమెరికన్ జాన్ టెలాటెట్ విమానాలు ధ్వంసమైనవి

మళ్లుఇంకా జ్వలిస్తూనేఉన్నాయని అక్కడికి దగ్గరలోనే ఒక మందుగుండు ఉండటమూలాన ప్రమాదపరిస్థితి ఏర్పడినదని వార్తలు వస్తున్నాయి

11 విమానాలను కాలిబలో నింపి దాడికి సిద్ధంగాఉంచారని ఒక విమానం లోకి ఆయుధాలను ఎక్కిస్తుండగా 750 పౌండ్ల బాంబు ఒకటి జెట్ ఇంధనం పేలినదని తెలుస్తున్నది స్థావరంవద్ద మొత్తం 18 విమానాలుఉన్నాయి అందులో కాలుగు అంతకుముందే విహారానికి వెళ్లిపోయాయి

మరో మూడు విమానాలు "రన్ వే" దెబ్బతినవలసిన్నాయి

గత వంవత్సరం ఇదే స్థావరంవద్ద వియత్నాం గెరిల్లాలు పెక్కువిమానాలను ధ్వంసం చేశారు.

విద్యుచ్ఛక్తి సంస్థల కార్మికులకు వేతనాల బోర్డు అగత్యం

జగదీశ్ నారాయణ చౌబె అభ్యర్థన

కారణాసి, మే 17 పిటిఐ)

విద్యుచ్ఛక్తి సంస్థలు, భవన నిర్మాణాలలో పనిచేసే కార్మికులకు వేతనాల బోర్డును నియమించాలని భారతీయ విద్యుచ్ఛక్తి సంస్థల కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జగదీశ్ నారాయణ్ చౌబె నేడు వాక్కాణించారు. విద్యుచ్ఛక్తి సంస్థల కార్మికులకు వేతనాల బోర్డును నియమించరలచిపట్టు కేంద్ర కార్మిక మంత్రి పాన్లి మెంటులో వాగ్దానం చేశారు.

లాగ్రు సిమెంటు, వస్త్రములు వారి చక్కెర మొదలైన పరిశ్రమలలో పని చేసే కార్మికుల ప్రయోజనం నిమిత్తం వేతనాల బోర్డును నియమించినట్టు. విద్యుచ్ఛక్తి సంస్థలలో పనిచేసే కార్మికులపై ఆడిన సంఖ్యా జాబితాలలో వున్న కార్మికులు "తీవ్రమైన ఆర్థిక దుస్థితిని" ఎదుర్కొంటున్నారని. ఇతర పరిశ్రమలలోని కార్మికుల పరిస్థితులతో వీరిని పోల్చిచూసే అసాదరణకు గురియైనారని తెలుస్తుందని, శ్రీ చౌబె ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ చెప్పారు.

జీవితభీమా కార్పొరేషన్ సిబ్బంది సమాఖ్య వార్షిక సమావేశం

రాజమండ్రి, మే 17 పి.టి.ఐ

జీవితభీమా కార్పొరేషన్ సిబ్బంది సమాఖ్య, మచిలీపట్నం డివిజన్ 8వ వార్షిక సమావేశం నిన్నటిరోజున ఇక్కడ పూర్తియైంది. ఈసమావేశం రెండురోజులపాటు జరిగింది జీవితభీమా కార్పొరేషన్ పునర్నిర్మాణ పథకాన్ని ఈసమావేశంలో వ్యతిరేకిస్తూ విశాఖపట్నంలోని ఉద్యోగులు సర్కులేటింగు కాపీను మార్చాలని సూచించారు.

దాదాపు 100మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

ఈసమాఖ్య అధ్యక్షుడు కార్యదర్శి పదవులకు శ్రీ మహమ్మద్ విరాఅద్దీన్, శ్రీ కె. పాండురంగారావు ఎన్నికైనారు. ఇక్కడ విలేకరులకు తెలియచేశారు.

విజయవాడలో పారిశ్రామిక ప్రదర్శనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, మే 17

స్థానిక జింఖాన క్లబ్ ఆవరణలో అఖిలభారత మానవసేవక్ సమాజ్ ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రదర్శనానికి పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఆ స్థానం యీ నెల 13వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఆంతకుముందుసమాజంప్రధాన కార్యదర్శి శ్రీ కొట్టిడి మార్కండేయరావు సమాజ్ చరితను, సాధించిన పురోభివృద్ధిని వివరించారు.

మైసూరు, మద్రాసు, కేరళ, రాష్ట్రాలకు, స్థానిక పారిశ్రామిక కేంద్రాలకు చెందిన స్టాల్స్ను ఏర్పాటు చేశారు.

సమాజ్ పాదించిన కృషిని జాయింట్ డైరెక్టర్ అభినందించారు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మైసూర్ గవర్నర్ శ్రీ వి. విగిరి, శ్రీమతి అంబుజమ్మాళ్, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సమాచారాశాఖమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్, ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె ఎల్. రావు శుభాకాంక్షలు పంపించారు

పిల్లల ఎక్సిబిట్ ప్రత్యేక ప్రదర్శనంలో ఒక ఆకర్షణ. ప్రతిరోజు సంగీత, నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

మే 23 న ప్రకృతి చికిత్సా శిక్షణ శిబిర ప్రారంభం

హైదరాబాదు మే 17

అమీర్ పేట (హైదరాబాద్) లోని ప్రకృతి చికిత్సా వైద్యశాలలో 25 వ అఖిల భారత ప్రకృతి చికిత్సా శిక్షణ శిబిరం మే 23 వ తేదీ నుండి జూన్ 2 వరకు నిర్వహించబడుతుంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె ఎస్. అనంతరామన్ శిబిర ప్రారంభోత్సవం జరుపుతారు ప్రారంభ సభకు ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ కె బి లాల్ అధ్యక్షత వహిస్తారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 60 మంది అభ్యర్థులు ఇక్కడికి వచ్చి శిక్షణ పొందుతారని తెలుస్తుంది

రష్యా, ఇండియా ప్రధానుల సంయుక్త ప్రకటనలో కచ్ ప్రస్తావన ఉండకపోవచ్చు

లెనిన్ గ్రాడ్, మే 16 (పి. టి. ఐ యు. ఎన్. ఐ.)

భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సోవియట్ యూనియన్ సందర్శనపై వెలువడవలసిన సంయుక్త ప్రకటనలో ఏయేవిషయాలు ఉండాలో నిర్ణయం జరిగిందని తెలుస్తున్నది.

సంయుక్త ప్రకటన ఇదివరకే విడుదలైనందువలసింది ఏతే చర్చలు పూర్తి కానందున వాయిదా వేసారు. ఢిల్లీలోనూ మాస్కోలోనూ ఈ సంయుక్త ప్రకటనను ఈ నెల 19వ తేదీన విడుదల చేశారు.

కశ్మీర్లో పాకిస్తాన్ దురాక్రమణ గురించిన ప్రస్తావన సంయుక్త ప్రకటనలో ఉండదని తెలుస్తున్నది, ఇండియా భాగాన్ని రష్యా పూర్తిగా బలపరుస్తున్నప్పటికి ఈ విషయాన్ని బాహాటంగా ప్రకటించడానికి రష్యా విముఖంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

నగరంలో క్రైస్తవ యువజన మహా సభలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

భారతదేశంలోని క్రైస్తవ యువజన సంస్థ ఆధ్వర్యాన ఈనెల 19వ తేదీ నుండి భారం రోజులపాటు ఇక్కడ మెథడిస్టు బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఆసియా దేశాల క్రైస్తవ యువజన కాంగ్రెస్ సభలు జరుగుతాయి

నైతిక ఆధ్యాత్మిక విలువల ప్రాముఖ్యాన్ని వాటిని పాటించవలసిన అవసరాన్ని ఆసియా దేశాల యువకులకు ప్రబోధించడానికై ఈ కాంగ్రెస్ సభలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎనిమిది రోజులపాటు జరిగే ఈ సభలకు మన మారు 700 మంది ప్రతినిధులు హాజరు కాగలరని తెలుస్తున్నది

జపాన్ సింహళం పాకిస్తాన్ బర్మా. మలేసియా దేశాలనుండి. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రతినిధులు సభలకు హాజరుకాగలరని వీరిలో రెండింట మూడువంతులుంది 18-22 సంవత్సరాలవారని క్రైస్తవ యువజన కాంగ్రెస్ ఆహ్వానసంఘ అధ్యక్షులు విలేకరులకు తెలియచేశారు.

సర్వసేవా సంఘ సభ్యులు ఢిల్లీకి పయనం

శ్రీనగర్, మే 16 పిటిఐ)

సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పంపించిన పర్యటనా సంఘ సభ్యులు శ్రీ పూర్ణచంద్ర జైన్, శ్రీ ఓమ్ ప్రకాశ్ త్రిఖా కాశ్మీర్ లోని పరిస్థితిపై మూడు రోజుల పాటు పరిశీలన జరిపిన అనంతరం నేడు న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

వారిక్కడ ఉన్న కాలంలో కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ వి. జి. సాదిక్ అబ్దుల్లా అమరుడు యుడు సైయిద్ మీర్ మహమ్మద్ ప్రభృతులను కలుసుకున్నారు.

కార్మిక సంక్షేమానికై స్వచ్ఛంద సంస్థల కృషి

కేంద్రమంత్రి సంజీవయ్య సూచన

పాల్వటియ రాజస్థాన్) మే 16 పిటిఐ

ప్రభుత్వ పథకాలను సమర్థించి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పథకాలకు అనుగుణంగా కొన్ని ప్రణాళికలను అమలు పరచినప్పుడు మాత్రమే దేశంలో కార్మికుల సంక్షేమాన్ని లక్షించి అమలుపరచే కార్యక్రమాల ఫలితాలు సమష్టిగా వారికి శీఘ్రంగా లభ్యమౌతాయని కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి సంజీవయ్య నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఇక్కడి స్థానిక కార్మికుల బహిరంగసభలో ఉపన్యసించారు. కార్మికుల భద్రతను సమకూర్చి, అక్రమ పద్ధతులను తొలగించడానికి, ప్రభుత్వం విధించే చర్యలను తీసుకొంటున్నప్పటికి అధికమౌతున్న జీవితా వ్యయాన్ని, కార్మికులకు పూర్తి సౌకర్యాలు సమకూరటం లేదని మంత్రి చెప్పారు. సమాజప్రయోజనాలను లక్షించి ప్రభుత్వం చేసే ఏర్పాటు సమాజ ప్రజల అవసరాలకంటె తక్కువగానే వుంటాయనిఅభిప్రాయపడ్డారు

పెద్ద సంస్థల యజమానులు తమసంస్థలలో పని చేసే కార్మికులకు తగినసౌకర్యాలు కల్పించాలి. చిన్న సంస్థలసందర్శనలో సంక్షేమ పథకాలను పయుక్త యాజమాన్యం క్రింద అమలుపరచాలి. అలా చేయకపోతే చట్టంలో సంక్షేమ సాధనకై చెలకొల్పే సంస్థకు కొంత ద్రవ్య సహాయం చేయాలి

ఇండియా-నైరోబీ మధ్య విమాన సర్వీసు

చర్చలకై కనుంగో చేరిక

నైరోబీ మే 16 పిటిఐ

భారత పౌర విమాన యాన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో తూర్పు ఆఫ్రికా పౌర విమాన యాన శాఖాధికారులతో చర్చించడానికి నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

భారతదేశ విమానాలు తూర్పు ఆఫ్రికా విమానాశ్రయాలలో దిగడానికి అనుమతి సంపాదించడానికి ఆయన ఇక్కడి అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

కెన్యా ప్రజాకు వారి నాయకుడు జోమో కెన్యాటాకు కనుంగో భారత ప్రజలు, ప్రభుత్వం పక్షాన సుభాకాంక్షలను అంద జేశారు.

భారతదేశానికి రావలసిందిగా ఆయన కెన్యా నాయకులకు ఆహ్వానాలుకూడా అందజేశారు.

శ్రీ కనుంగో నిన్న రాత్రి మెడికల్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన విందులో కూడా పాల్గొన్నారు.

నైరోబీ నగరం, పరిసర ప్రదేశాల దృశ్యాల సందర్శనం జీవితభీమా సంస్థ శాఖ ఏర్పాటుచేస్తున్న సమ్మేళనభలలో పాల్గొనడం ఈనాటి కార్యక్రమాలు.

తూర్పుఆఫ్రికా, భారతదేశాలమధ్య విమాన పరిశ్రమలగురించి చర్చలు రేపటి నుండి ప్రారంభమవుతాయి

చర్చలలోపాల్గొంటున్న కెన్యా ప్రతినిధి వర్గానికి పబ్లిక్ వర్క్స్ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి డానిన్ మన్యాంజా నాయకత్వం వహిస్తారు.

శిశు సంక్షేమ కార్యక్రమాల విస్తరణ: ఇందిరాగాంధీ ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 16 పి. టి. ఐ.

శిశు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవాసంస్థలు కొత్త కార్యక్రమాలు, పథకాలు చేపట్టాలని కేంద్ర సమాచార, ప్రసారశాఖలమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మాచించారు.

భారత శిశుసంక్షేమ మండలి వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆమె పై పంవో ఇచ్చారు. ఈ సంస్థకు శ్రీమతి గాంధీ గౌరవ పోషకురాలు కూడా.

భారత శిశుసంక్షేమ మండలి దేశ కాలావసరాలను గుర్తించి తమ కార్యకలాపాలను విస్తరించనట్లయితే సభ్య ప్రపంచానికీ దీటురాగల విధంగా మన దేశంలో శిశుసంక్షేమం ఉన్నత ప్రమాణాన్ని అందుకోజాలదని ఆమెఅన్నారు.

చెవిటి, గుడ్డి, మూగవారు, అంగవికలురు పునరావాసానికి మండలి శ్రద్ధ గైకొనాలని ఆమె మాచించారు.

బడిపిల్లల ఆరోగ్య పరీక్షలు జరిపించడం ప్రాథమిక తరగతులకు పూర్వపు విద్యాబోధనను చేపట్టడం స్కూళ్ళలో మధ్యాహ్న భోజనాలు, కుటుంబనియంత్రణ మొదలైన కార్యక్రమాలు తక్షణమే చేపట్టదగినవని ఆమె అన్నారు.

మండలి అధ్యక్షుడు శ్రీ రాధా రమణ్ మొదట పలికులకు, శ్రీమతి గాంధీకి స్వాగతం చెబుతూ మండలి ప్రస్తుతం పరిశీలిస్తున్న శిశుసంక్షేమ కార్యక్రమాల్ని వాటిగవ ప్రణాళికలో చేరడం జరుగగలదని ఆశాభావం వెలిబుచ్చారు.

స్వచ్ఛంద సేవాసంస్థలకు ప్రభుత్వం ఇతోధికంగా తోడ్పడాలని ఆయన అభ్యర్థించారు.

శ్రీ జాకైస్వామి శ్రీమతి అచ్చమ్మ జాన్ మత్తాయ్, శ్రీమతి శారాలీబేగ్ ప్రభృతులు కూడా ప్రసంగించారు. దాదాపు అన్ని రాష్ట్రాలనుండి ప్రతినిధులు హాజరైనారు.

ఆంధ్రప్రదేశ్ బస్సు ప్రయాణికుల సంఘం ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, మే 17

ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతినిధులతో వెంకటాపురం వాకర్ షాప్ లో సమావేశమై "ఆంధ్రప్రదేశ్ బస్ ప్రయాణికుల సంఘం ఏర్పాటుచేస్తూ తీర్మానించారు.

మాజీ శాసన సభ్యులు శ్రీ కె వీరాస్వామిని అధ్యక్షులుగను, శ్రీ ఎన్. మాధవరావును ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకున్నారు. 16 మంది సభ్యులతో ఒక కార్యవర్గాన్ని నామినేట్ చేయడానికి శ్రీ వీరాస్వామికి అధికారం ఇస్తూ తీర్మానించారు.

ఈ సంఘం లక్ష్యాలను శ్రీ వీరాస్వామి వివరించారు.

మరో వెయ్యి బ్లాకులకు పోషకాహార కార్యక్రమం విస్తరణ

న్యూఢిల్లీ, మే 17 (పి.టి.ఐ)

పౌష్టికాహార కార్యక్రమాన్ని వాలుగవ ప్రణాళిక కాలంలో అదనంగా మరో వెయ్యిబ్లాకులకు విస్తరించాలని రాష్ట్ర స్థాయి సమన్వయాధికారుల సమావేశం నిర్ణయించింది. గిరిజనబ్లాకులకు, పౌష్టికాహారం విషయంలో బాగా వెనుకబడి ఉన్న ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలనికూడా ఈ సమావేశం నిర్ణయంగైకొన్నది.

పౌష్టికాహారబాకులలో అరుమూసాలు కాలంలో నిర్విరంగాలలో అంచెలవారీ ఉత్పత్తి అభివృద్ధి కార్యక్రమాలను గట్టిగా అమలు పరచాలని కూడా రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశం నిర్ణయించింది.

మహిళా, యువజన సంక్షేమపునర్నిర్మాణం అనుగుణంగా ఈ సమావేశం మాచించింది

ఉత్పత్తి, పోషణ, శిక్షణ, అలవాటు మొదలైనవి పౌష్టికాహార కార్యక్రమానికి సంబంధించిన విధిధరళలు.

యూనిసెఫ్ ప్రతినిధులు, ప్రపంచ రోగ్యసంస్థ ప్రతినిధులు కేంద్రప్రభుత్వ మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు.

కొత్త ఉక్కు ఫ్యాక్టరీ

టోక్యో, మే 17 (రాయిటర్)

ప్రత్యేకరకమైన ఉక్కు కర్మాగారాన్ని ఇండియాలో నెలకొల్పే విషయం టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ వారికి, జపాన్కు చెందిన కోబ్ స్టీల్, సుమిత్రేడింగ్ కంపెనీకి సుదర్శనాలంగా అంగీకారం కుదిరినది.

వచ్చే నెలలోనూ జూలైలో జరిగే చర్చలు పూర్తి కావచ్చని అపాన్ సంస్థ వారు అభిప్రాయం ప్రకటించారు. ప్రస్తుత పథకం ప్రకారం పశ్చిమ బెంగాల్ లోని జేమ్షెడ్పూర్ లో దీనిని నెలకొల్పుతారు.

త్రిశూలి శిఖరారోహణ బృందం వెనుకకు మరలే సూచన

విపరీతమైన హిమపాతం వల్ల కార్యక్రమానికి అంతరాయం

కలకత్తా మే 17 పిటిఐ

హిమప్రపాతం మంచు తుఫానుల వలితంగా హిమాలయాలలోని త్రిశూలి శిఖరారోహణ బృందం వెనుకకు తిరిగి కార్యక్రమాన్ని విరమించుకొని మరలి రాదలచినట్టు నేడు ఇక్కడకు చేరిన సందేశం ద్వారా తెలుస్తున్నది

హిమాలయ పర్వత శిఖరారోహణ సంస్థ అధికారి ఈ బృంద నాయకుడు అయిన శ్రీ కె.పి శర్మ ఈనెల 14వ తేదీన పంపిన తంతిసందేశం హిమాలయ పర్వత శిఖరారోహణ సంఘ నిర్వాహకులకు చేరి ఉదయం అందినది

19వేల అడుగుల ఎత్తువగల మూడవ శిబిరం వద్దనే అధిక హిమపాతం వల్ల ఆగిపోవలసి వచ్చినదని ఈ సందేశంలో పేర్కొన్నారు రెండురోజులలో వాతావరణం మెరుగుపడితే శిఖరారోహణకు మరోసారి ప్రయత్నించగలమని. లేని పక్షంలో ఆకార్యక్రమాన్ని వదలుకోవలసివస్తుందనీ శ్రీ శర్మ తమ లేఖలో పేర్కొన్నారు.

కామారెడ్డి బేసిక్ పాఠశాల విద్యా సంఘం ఎన్నికలు

కామారెడ్డి మే 17

కామారెడ్డి పట్టణంలోని ప్రముఖులంతా యీనెల 9వ తేదీన జెవ్వముప్పి పాలిటి అవరణలో సమావేశమై మూతన బేసిక్ పాఠశాల విద్యా సంఘానికి యీ దిగువ సదస్యులను ఎన్నుకున్నారు.

శ్రీయుతులు కె. గంగగోండ-అధ్యక్షులు: బి. జాలయ్య ఉపాధ్యక్షులు: జ జార్జ వీ-కార్యదర్శి, శీలాజయ్య-కోశాధికారి డాక్టర్, కె జగదీశ్వర్ ఎం అక్కయ్య కె. చంద్రయ్య, ఎన్. శివయ్య — సభ్యులు

జి. సి. ఐ. యం. సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

హైదరాబాద్ మే 17

జి సి. ఐ. యం (ఆయిరేదయానాని)లో మాడర్న్ మెడిసిన్ మెటీరియా మెడికా సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 14వ తేదీన ప్రారంభమౌతాయి. పరీక్షా శుల్కము పదిరూపాయలు అపరాధ రుసుము లేకుండా ఫీసు చెలించడానికి ఆఖరు తేదీ జూన్ 4 రెండు రూపాయలు అపరాధ రుసుముతో ఫీసు చెలించడానికి ఆఖరు తేదీ జూన్ 7 ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల నిజామియా టిబ్బీ కాలేజీలలో ఫీసు చెల్లించవచ్చు.

పార్టీలో లోపాలను నిర్భయంగా చెప్పవచ్చు

కాంగ్రెస్ కార్యకర్తలకు కామరాజ్ సూచన

మదురై, మే 17 (యు.ఎన్ ఐ)

కాంగ్రెసుసంస్థను పటిష్టం చేయడానికి, కాంగ్రెస్ కార్యకర్త ఎవరైనప్పటికీ సంస్థాపరమైన లోపాలను మాచించి, వాటిని తొలగించే సూచనలు చేస్తే కాంగ్రెస్ అధిష్ఠానవర్గం పంతోషంగా స్వీకరిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె కామరాజ్ నేడు ఇక్కడ చెప్పారు

శ్రీ కామరాజ్ నేటి ఉదయం ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలతో సన్నిహిత పరిచయం ఏర్పరచుకొని కాంగ్రెస్ ప్రభుత్వవిధానాల పట, కార్యక్రమాల పట్ల వారికి ఏలాంటి భావాలు వున్నది తెలుసుకోవాలని చెప్పారు. విద్యార్థులను, కోలీయులను ప్రతిపక్ష పార్టీలు పెడతోవన పెట్టకుండా వారు శ్రద్ధ వహించాలని పర్యాటించారు.

భాషా సమస్యను గురించి ప్రస్తావిస్తూ హిందీ ఇడులు ఇంగ్లీషును ప్రవేశపెట్టాలనే వాదాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు తిరస్కరిస్తూ, అది సాధ్యపడదని, వాంఛనీయం కాదని చెప్పారు.

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి వాడకం

ఇండియా కృషికి అమెరికన్ అధికారి ప్రశంస

డెట్రాయిట్, మే 16

"ఇండియా నాయకులు, ప్రజలు అణుశక్తి కార్యక్రమాన్ని శాంతి ప్రయోజనాలకు పరిమితం చేసుకొనటంలో చూపిన వివేకాన్ని" గురించి అమెరికా అణుశక్తి కమిషన్ చైర్మన్ గ్లెన్ టి. సీబర్గ్ ప్రసంశించారు.

శ్రీ సీబర్గ్ సోమవారం (మే 10) నాడు డెట్రాయిట్ లో "శాంతి ప్రయోజనాలకు అణుశక్తి" అన్న విషయంమీద ఉపన్యసిస్తూ "ఇండియా ఉన్నత స్థాయికి చెందిన విస్తృతమైన శాంతి పరమాణుశక్తి కార్యక్రమాన్ని జయప్రదంగా తలపెట్టింది" అన్నారు.

అణ్వాయుధ తయారీకార్యక్రమాలు లేని దేశాలలో ఇండియాఒక్కటే ప్లూటోనియమ్ ఉత్పత్తి విస్ఫోటాలకు అవసరమైన శక్తియుక్తులను, సౌకర్యాలను పూర్తిగా అభివృద్ధి పరచుకొన్నది. ఈ శక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలని నిశ్చయించుకొన్న ఇండియా నాయకుల, ప్రజల వివేకం గొప్పదనటానికి ఇది నిదర్శనం అని సీబర్గ్ అన్నారు.

ఇండియాలో తారాపూర్ ప్రాజెక్టు వంటి కొన్ని శాంతికి అణుశక్తి పథకాలకు అమెరికా ఆర్థిక సహాయం చేస్తున్న సంగతి అయన చెప్పారు.

"ఆ దేశాల విద్యుచ్ఛక్తి అవసరాలనుబట్టి, ఈ అవసరాలను తీర్చుకోటానికి అణు విద్యుచ్ఛక్తి ఆర్థికంగా గిట్టుబాటైనదని నిరూపణ అయిన దానిని బట్టి ఇటువంటి పథకాలు పరిశీలనీయమైనవి" అన్నారాయన.

వర్తమాన దేశమూ ఈనాడు అణుశక్తిని తయారు చేసుకోటానికి, ముఖ్యంగా అణువిద్యుచ్ఛక్తినితయారుచేసుకోటానికి నిర్ధారణ ఉన్నదని దీనికి ఆర్థికాభివృద్ధి కాయన. అనేక వర్తమాన దేశాల విషయంలో అణుశక్తి తయారుచేసుకోటానికి కావలసిన పునాదుల నిర్మాణం ఈ స్థాయివరకు జరుగలేదు అని చెప్పారాయన.

నెహ్రూ స్మారక నిధికి మే 27 తేదీ నుండి వసూళ్ళ సేకరణ

హైదరాబాద్, మే 17 (యు ఎన్.ఐ)

జవాహర్ లాల్ ప్రథమ వర్ధంతి సందర్భంలో ఆంధ్రప్రదేశ్ లో నెహ్రూ స్మారక నిధికి ద్రవ్యం వసూలు చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా పారం రోజుల పాటు తీవ్ర కృషి జరుగుతుంది

ప్రముఖ చిత్రకారుడు రామకూర్ చిత్ర నిలువెత్తు నెహ్రూ చిత్రపటాన్ని రాయించి లెజిస్లేటివ్ అసెంబ్లీ హాలులో రాబోయే అసెంబ్లీ సమావేశపు మొదటి రోజున ఆవిష్కరించాలని నేడు ఇక్కడ జరిగిన నెహ్రూ స్మారక సంఘ సమావేశంలో నిర్ణయించారు.

నెహ్రూ స్మారక నిధి వసూళ్ళకు రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్ళే పారంభోత్సవం జరుపుతారు. ఈ సందర్భంలో మే 27వ తేదీ ఉదయం జరిగే బహిరంగ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొంటాయి.

ఈసమావేశానికి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతవహిస్తారు. బాటి సాయంతం పూరేగింపు జరుగుతుంది. అటు తరువాత పౌర సంఘం యాజమాన్యం క్రింద బహిరంగ సభ జరుగుతుంది.

రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్ర వగరాలలోను నిధి వసూళ్ళకై జిల్లావారిగా సభ్యుల అధ్యక్షుల యాజమాన్యం క్రింద సభలు జరుగుతాయి.

గంజివాగు ప్రాజెక్టుకు మంజూరు

హైదరాబాద్, మే 17

కరీంనగర్ జిల్లా, పిరిసిల్లా తాలూకా అయ్యవారపల్లిలో గంజివాగుఅనకట్ట నిర్మాణానికి ప్రత్యక్ష పరోక్ష చార్జీలతో సహా 2 55 900 రూపాయల ఖర్చుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు అభిచేసింది.

ఈ పథకం పూర్తయ్యేక 1964 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి పన్ను (నీరావారీ) చట్టంలో సవరించబడిన మేరకు 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల (అభివృద్ధివిరాళపు పన్ను) చట్టం కింద అభివృద్ధిపన్ను వసూలు చేయడం జరుగుతుంది. అంతేగాక ఈ పథకంక్రింద లాభం పొందుతారే అయకట్టుప్రాంతంలోకూడామామూలు నీటివన్ను నియమావళిలో సూచించిన మేరకు-వసూలు చేయడమవుతుంది.

నేపాల్ లో బుద్ధజయంతి

ఖాట్మండు, మే 17 (పి.టి.ఐ)

నేపాల్ లో నిన్న బుద్ధజయంతి జరిగింది

ప్రసిద్ధిగాంచిన స్వయంభుదేవాలయంలో సామూహిక ప్రార్థనలు జరిగాయి. మత సంబంధమైన చర్చలు, బ్రహ్మాండమైన ఊరేగింపులు ప్రధానంగా కనిపించిన ఘటాలు.

మానవాళి సంక్షేమానికి బుద్ధ భగవానుడు ఉపదేశించిన మార్గం ఒక్కటే తరణోపాయమని పేర్కొంటూ, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహేంద్ర రాజు సందేశం పంపారు.

సాంఘిక, ఆర్థిక లక్ష్యాల సాధనలో న్యాయ స్థానాల పాత్ర

న్యాయమూర్తి గజేంద్రగడ్కర్ అభిభాషణ

హైదరాబాద్, మేడ్చల్, మే 17

భారత సుప్రీం కోర్టు ప్రజాస్వామ్య ధర్మాన్ని పాటించడంద్వారా ప్రజల ఆర్థిక, సాంఘిక ప్రమాణాల సత్వరాభివృద్ధికి కృషి చేస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి బి గజేంద్రగడ్కర్ హార్వర్డ్ యూనివర్సిటి ఇంటర్నేషనల్ లా క్లబ్బులో ప్రసంగిస్తూ చెప్పారు.

అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అహ్వానంపై అమెరికాలో నెలరోజులు పర్యటిస్తున్న శ్రీ గజేంద్రగడ్కర్ ప్రజల ఆర్థిక, సాంఘిక ప్రమాణాలను

వాణిజ్య భూమి

కోటి రూపాయల పెట్టుబడితో ఎలక్ట్రో పోర్సిలిన్ కంపెనీ

హైదరాబాద్ మే 17 - త్రిందటి ఏప్రిల్ నెలలో కొటిరూపాయలు అనుమతించిన పెట్టుబడి దనంతో ఎలక్ట్రో పోర్సిలిన్ లిమిటెడ్ అన్న పబ్లిక్ కంపెనీ ఒకటి ఏర్పాటయింది. మొత్తం 90 లక్షల రూపాయలు అనుమతించిన పెట్టుబడి దనంతో ఇంకో ఆ ప్రైవేట్ కంపెనీలు రిజిస్టరైనాయి. ఒక ప్రైవేట్ కంపెనీ రద్దు అయింది. వని చేయనందున మరో ప్రైవేట్ కంపెనీ పేరును రిజిస్టర్ నుంచి కొట్టారు. "విశాఖపట్నం పోర్టు కంపెనీ లిమిటెడ్" అన్న పబ్లిక్ కంపెనీ రద్దయింది.

అదే నెలలో ఆదాయ పన్ను పట్టికను చాలు చేయడం కూడా న్యాయస్థానం ఉత్తరువులను అనుసరించి ఆదాయపన్ను శాఖవారు రెండు ఏర్పాదులను న్యాయస్థానంలో చాలు చేయడం జరిగింది. చట్టం ప్రకారం సంపాదించిన ఆస్తులను చాలు చేయవలసిన కంపెనీల మీద, వారి డైరెక్టర్లకా లిక్విడేటర్ల మీద చాలు చేయడిన కేసుల విషయంలో న్యాయస్థాన తీర్పులు అయిద్దింది. ఆ కేసులు మొత్తం 3556 రూపాయలు జరిమానా విధించారు.

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, మే 17

నేడు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఏమీ జరగలేదు.

ముగింపు ధరలు (మే 17)

ఆడి నరి చాలా జాబితా:-

చెక్ స్టయిల్స్ - ఆజిమ్ జాహీ 1-00 డి. వి ఆర్. 1-50. ఎమ్ ఎస్. కె. 1-50, సర్ సిల్క్ 6-31. ఉస్మాన్ సాహి 52-50, సూర్యాంధ్ర 10-00 ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 100-00 సెంగన్ టెక్స్టయిల్స్ 75 00. తెలంగాణా స్పిన్నింగ్ 10-00.

ఇంపోర్ట్ - ఆల్విన్ మెటల్స్ 11-31, ఫ్లిప్కార్ట్ 7-50, మోడర్న్ ఇండియా 10-00, ఆంధ్రా ఫౌండ్రీ 7-50.

కెమికల్స్ - కెమికల్ అండ్ ఫార్మా స్యూటికల్ 15-00, కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్ 7-50. బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-62, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12.

ప్రిమ్ జాబితా:- ఎంగారేలు 9/, పటేల్ సుల్తాన్ 82-50. తుంగభద్ర ఇండస్ట్రీస్ 10-00 వరదరాజులు రోలింగ్ మిల్స్ 75. ఆప్కాస్టన్ సిమెంట్ 86-00 ఎస్ 12-00 వ్యయమ్ సిమెంట్ 10-00, ఇండియన్ డెలా పేటర్ 40-00, ఆటోఫిన్ లిమిటెడ్ 47-00 డ్యూల్ పేపర్ 11-12 నిజామ్ షుగర్ 18-40,

సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 97-25. 4 1/2 శాతం (1974) 97-75, 4 1/4 శాతం (1970) 97-00. (1972) 97-00 4 శాతం (1967) 97-00. (1968 97-00. (1969) 96-50. (1971) 96-25.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం 1970) 92-00. (1975) 94-00

డిబెంచర్లు:-తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం 900-00,

ప్రిఫరెన్స్ షేరులు జాబితా:-

నిజామ్ షుగర్ 5 శాతం 18-40, నిజామ్ షుగర్ 4 శాతం 15-20, సిర్పూర్ పేపర్ 6 శాతం 82-75, సర్ సిల్క్ 6 శాతం 125-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75, వ్యయమ్ సిమెంట్ 9.8 శాతం 100-00 ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 9.5 శాతం 100-00, సూర్యాంధ్ర షుగర్ 9.5 శాతం 10-00, సెంగన్ టెక్స్టయిల్స్ 9.5 శాతం 100-00, ఆంధ్రఫౌండ్రీ 9.3 శాతం 75-00, తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 10-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్ మే 17

కెడీధరలు:-

ఆముదాలు 19-00 ఆముదం 16-25 వేరుశెనగ 106-00 వేరుశెనగ నూనె 24-75 వేరుశెనగ కేకు 84-00.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి మే 17

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో మందకొడి ధోరణి నేడు కూడా కొనసాగింది. షేర్ ధరలలో పెద్దమార్పులు ఏమీ లేవు. నగదు మార్కెట్ లో కొనత పరిమితం అస్థిరంగా ఉండిపోయిన రాజకీయ పరిస్థితులు కారణంగా ఆపరేటర్లు ఆసక్తి కనబరచలేదు. మొత్తంమీద ముగింపుధరలు మిశ్రమధోరణిలో ఉన్నాయి స్టీల్స్ జాబితాలోని కంపెనీల షేర్లు అన్నీ పేలాలులేవు. టెక్ స్టయిల్స్ జాబితా లోని కంపెనీల షేర్లు, వాటాల ధరలు కనిష్ఠస్థాయికి కోహినూర్ మిల్స్ షేర్ ధరలో మార్పులేదు. మిశ్రమ జాబితాలో కేమల్ కేసులు వాటాల ధరలు ప్రత్యేకంగా తగ్గింది మొత్తం మీద వ్యాపారం స్వల్పంగా జరిగింది

ముగింపు ధరలు (మే 17

టెక్స్ - జాబితా అజంతా 148-00 ఇండియన్ బరన్ 24-96.

టెక్ స్టయిల్స్ - లోంబాయి డైయింగ్ 55-50. సెంట్రల్ ఇండియా 77-50 సెంచరీ 536-50. ఇండియా యునైటెడ్ ఇండస్ట్రీస్ 16-00 ఇండియా యునైటెడ్ డిపర్ 2-04 కోహినూర్ 10-00. సాండర్ 404-00 వ్రదేశ్ 248-50

మిశ్రమజాబితా: - అపోలో యేజ్ సిమెంట్ కంపెనీ 147-50 బేలాపూర్ సుగర్ 184-50 బొంబాయి బర్మా ట్రేడింగ్ 46-80 బొంబాయి పెట్రోల్ 1-48. ఇండియన్ లాకర్ 3-12 కేమల్ లేయర్స్ 35-50. హిందుస్థాన్ మోటార్స్ 16-25. పియర్ ఆటో మొబైల్స్ 58-00, ప్రీమియర్ కన్ స్ట్రక్షన్ 181-00 సిండియా 12-93 జాకా కెమికల్ 1-60 తాతాలోకోల్డ్ స్టోర్స్ 286-00. ముకుంద బరన్ 15-50 టాటా 15-25. తాతా మిల్స్ 45-00 ఉస్మాన్ సిమెంట్ 10476 శివలాల్ పూనా 14-29 జాకా ఆయిల్స్ 44-25. వాల్ చంద్ నగర్ 149-50, విమల్ 226-00.

యూనిట్ రేటు

బొంబాయి, మే 17

రేపటి రోజున (18 వ తేదీ) యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ రేటు:

అమ్మకపు ధర 10-55.

తిరిగి కొనుగోలు ధర 10-05

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు మే 17

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో గత వారంలోని మందకొడి ధోరణి నేడు కూడా కొనసాగింది. రెండు కంపెనీల వాటాలలో మాత్రమే వ్యాపారం జరిగింది.

పాలిటెక్స్‌లో కొచ్చిన్ మలబార్ వాటాల ధర 10 పైసలు తగ్గింది

మిశ్రమ జాబితాలో వాల్చందియా సిమెంట్స్ వాటాల ధర 19 పైసలు తగ్గింది.

ముగింపు ధరలు మే 17

కొచ్చిన్ జాబితా:-

దక్కన్ సుగర్స్ 9-84, బూమ్ టెక్స్ 2-10 కొచ్చిన్ మలబార్ 5-70 కరూర్ లిజేలెడ్ కాఫీ 25-75 కొచ్చిన్ లాసీయల్ 2-95 పెరియకర మల్లా 2-50. లక్ష్మి 124-50. మదురా 31-55. పాత్ ఇండియా మిస్కొత్ 18-00 తిరువాన్కూరు రియాన్స్ 16-65 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-65 అశోక్ లీల్యాండ్ 5-97 అంబుజా సిమెంట్ 5-00, మెట్టూరు కెమికల్ 1-10.

నగదు జాబితా: సెక్యూరిటీలు

భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం 1985 98-00 (1988) 93-90 మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 98-25. (1972 91-90. 4 1/2 శాతం (1974 92-12

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంక్ 151-00. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 127-50 పంజాబ్ నేషనల్ బ్యాంకు 21-00.

సుగర్స్:- అంబికా 11-69, కాసెకా 10-00 ఇ. ఐ. డి. 90-00. కె సి పి. 14-80 మైసూరు 17-87.

రబ్బర్స్ - కైలాస్ 6-15. కేరళ 17-60, రాజగిరి 24.00, వైకుంఠం 33-40

టీ:- రిషిపో లా 30-25, హెల్మాండ్ 16-12. కాసుమ్ 21-20 పార్క్ వైడ్ 23-77 పి కే మేడ్ 22-20 యునైటెడ్ నీలగిరి 51-87.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 18-14. కాఫీంద్ర 12-10

టెక్ స్టయిల్ - బెంగుళూరు వులెన్ 271-40. బెంగ్ టామ్స్ 250-00 కోయంబత్తూర్ కాటన్ 170-00, కోయంబత్తూర్ వయోనీర్ 21-00 దనలక్ష్మి 10-00 మెట్టూరు 212-00 ప్రీమియర్ 264-00. రాజలక్ష్మి 86-00 శాసంత 229-00. వెంకటేశ 142-00.

సిమెంట్:- ఒరిస్సా 10-75.

టూవ్స్ - టూల్స్ ఇన్వెస్ట్ మెంట్స్ 168-00

మిశ్రమ జాబితా:- విప్రో 278.0, కార్బొరండమ్ 177-00, మద్రాసు రబ్బర్ 9-86, ప్యారీ కన్ఫెక్షనరీ 2-86. స్పాలి ఇండియా 109-00, కెమికల్ టూల్స్ 115.50, యునైటెడ్ బ్రెవరీస్ 18-90, వెస్టర్న్ ఇండియా స్టీ యివుడ్ 188-50.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, మే 17

నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం స్వల్పంగా జరిగి పెట్రో కంపెనీల షేర్లు అందరలు మరింత తగ్గాయి ముగింపు ధరలు

క్లియర్ సెక్యూరిటీలు:-

బిశ్రా జనవరి 29-12. డబ్లిఎస్ రబ్బర్ 24-87 గెస్టకీన్ విలియమ్స్ 21-19 హిందుస్థాన్ మోటార్స్ 16-81 ఇండియన్ అలూమినియమ్ 29-87 ఇండియన్ కేబుల్ 82-62, కేశోరామ్ ఇండస్ట్రీస్ 28-78. ఇండియన్ టూవర్ 2-94 ఇండియన్ ఐరన్ 24-94 కోహినూర్ ఇండస్ట్రీస్ 8-81 టెక్ స్టయిల్ మెషినరీ 24-00

నాన్ క్లియర్ సెక్యూరిటీలు -

శాతం (1966 96-50 4 శాతం (1979 89 0 శాతం (1973) 9 35 శాతం 97 75 88-80 4 3/4 శాతం 1989 91-78 4 1/2 శాతం (1986 95-50 4 శాతం ఉత్తరప్రదేశ్ (1949 95-25, 1971 94-75 4 1/4 శాతం ఉత్తరప్రదేశ్ (1978 93-75.

బ్యాంకులు- యునైటెడ్ (10-00) 7-50 యునైటెడ్ కమర్షియల్ 69-75,

టీ:- భారత టీమర్స్ 19-00 న్యూలిక్రోయా 0-87

బొగ్గు- భాస్కరోరా 10-00. సౌత్ కరంపురా 7-40

జనపనార- అలైయన్స్ 100-00 కెనగాల్ 4-62. కలకత్తా 4-69 చిత్తరంజన్ 6-00 ఇక్వాసి 101-00 ఇండియా 12-75. కవకవరా 100-00. ప్రెసిడెన్సీ 8-18, వేవరీ 6-81.

మెనింగ్స్:- మెటల్ కార్పొరేషన్ 4-75, ఉస్మా మినరల్స్ 19-00.

సిమెంట్:- చార్మియా (భారత) 3-25 సోనీవ్యాలీ 3-37.

కెమికల్స్:- ఆల్కాలీ 26-87 కెమికల్ అండ్ ఫైబర్ 14-75 ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ 21-50.

ఎలెక్ట్రికల్స్:- కలకత్తా 14-19

ఇంజినీరింగ్స్:- ఎ. పి వి. 9-25. బిహారీ మెటల్ 11-50 బిహారియా 9-28. హిందీ వైర్ బిహారెట్ 6-00, కెప్కో. 23-87. మనల్ బరన్స్ 5-16

మిశ్రమజాబితా:-అల్యూమినియమ్ కార్పొరేషన్ 10-00 అసోసియేటెడ్ బ్యాటరీ 28-00 బి బి సి. 9-12 హిందుస్థాన్ అల్యూమినియమ్ 12-56 గుడ్ ఇయర్ 16-75 హిందుస్థాన్ లీవర్ 24-50, హిందుస్థాన్ డెవలప్ మెంట్ 4 81, జయశ్రీ టీ ఇండస్ట్రీస్ 14-25 టెల్కో ఎలెక్ట్రికల్ 11-61. మార్టిన్ బర్న్ 14-19 టి బి ఎస్ ఇండియా 26 25 వ్యాలి 111-00 యూనివర్సల్ కేబుల్ 8-95 హిల్లాటి ఎస్టేట్ 3-00

ఆయిల్ షేర్లు:-ఇండియన్ బర్మా 15-87

పేపర్ మిల్స్: బెంగాల్ 24-69 సిర్పూర్ 11-00 స్టాక్ పోర్ట్ 7-87 టిటాగుడ్ 9-03.

పామిల్స్:- అస్సామ్ 2-66

షిప్పింగ్స్:- ఇండియా స్టీమ్ షిప్ 5-94.

టీ:- డిజూరాలి 26 00, హులికాడీ 9-75 మార్గరెట్ హోప్ 7-00 ఊడ్లాండ్ 13-76 వోర్డ్ గూమియా 10-16 తేజ్‌పూర్ 16-75

ప్రిఫరెన్స్ వాటాలజాబితా -

అసమజాబితా:- హీరా 93-00

సిమెంట్స్:- చార్మియా భారత్ 3/4 సిపిఎస్ 5-50

మిశ్రమజాబితా:- మర్కోడి కంపెనీ ద్వితీయ 58-00

నగర మార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్ 41255

100 కిలోగ్రాముల మార్కెట్ సోమవారం 17-5-1965

తెల్ల జొన్నలు	63-00	72-00
చక్కటి జొన్నలు	62-00	68-00
పచ్చ జొన్నలు	57-00	60-00
సజ్జలు	115-00	128-00
కందులు	82-00	90-00
ఎర్రకందులు	72-00	77-00
పెసలు	78-00	90-00
మినుములు	60-00	68-00
శనగలు	111-00	114-00
ఉలవలు	60-00	65-00
వెల్లుల్లి	38-00	45-00
మిర్చి	160-00	210-00
చింతపండు	180-00	190-00
ఉప్పు గడ్డ	9-00	14-75
గోధుమలు	120-00	130-00
పుల్లగోధుమలు	—	—
మక్కగోధుమలు	96-00	105-00
కుసుమలు	65-00	68-00
నువ్వులు	140-00	185-00
యిలాలిపలుకు	—	—
చీ బస్తా	92-00	108-00
యిలాలిపలుకు	—	—
పో బస్తా	135-00	142-00
ఆముదాలు	75-00	76-00
ప్రత్తిగింజలు	54-00	55-00
పెద్దరకంబియ్య	116-00	119-00
చిన్నరకంబియ్య	98-00	101-00
మినప పప్పు	83-00	88-00
పెసరపప్పు	114-00	120-00
పెసగపప్పు	140-00	142-00
పరిపెసగపప్పు	100-00	108-00

ఈ నెల 4.18 తేదీలలో ముఖ్యమంత్రి ఖమ్మంజిల్లాలో పర్యటించారు. పైన ఎడమవైపు చిత్రంలో కారం పాకెట్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన జరిపిన దృశ్యం, కుడివైపు చిత్రం మధిరలో బహిరంగసభవద్దకు ముఖ్యమంత్రి ఊరేగింపుగా వెళ్లడం. దిగువ ఎడమవైపు చిత్రం ఖమ్మం కాలేజి భవనానికి శంకుస్థాపనజరిపినప్పటి దృశ్యం చివరి చిత్రం కొత్తగూడెం థర్మల్ స్టేషన్ పనులను 16వ తేదీన ముఖ్యమంత్రి తనిఖీచేసినప్పటి దృశ్యం.

ఆఫ్రికాలో జాతీయ ప్రభుత్వాలకు పెకింగ్ పన్నాగాలవల్లముప్పు

న్యూఢిల్లీ మే 17

కేమరూన్‌లో చట్టబద్ధంగా ఏర్పడిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలద్రోయాలని విప్లవకారులు పెకింగ్ పథకాయంతో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అక్కడనుంచి వెలువడుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఇటీవల పెకింగ్ రేడియో ప్రసారం చేసిన ఒక ప్రవచనంలో విప్లవ పంథాగా మారాలను గురించి చైనా పెద్దల రచనల నుపోలా ఉత్తమమైనవని ప్రశంసిస్తూ కేమరూన్ ను గురించికూడా ప్రస్తావించడం జరిగింది ప్రస్తుతంకూడేశంలో "జాతీయ విమోచనోద్యమం" ముమ్మరంగా కొనసాగుతున్నదనీ, మావోరచనల సంపుటాలు అనేకం తమకు రహస్యంగా అందినట్లుగా ఈదేశంలో విప్లవకారులు అనుకుంటున్నారాలు ప్రకటిస్తున్నారని ఈప్రసంగంలో వెలడి చేయబడింది దీన్నిబట్టి కేమరూన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి చైనీయులు రహస్యంగా ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టం అవుతోంది.

చైనా ప్రధాని చౌ ఎన్ లై ఇటీవల ఆఫ్రికా దేశాల పర్యటనానంతరం మొత్తం ఆఫ్రికా ఖండం అంతటిలోనూ విప్లవం రావడానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అయినా ఇలా అన్నందుకు అనేక స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాలు కలవని తెలియ తేళాయి. అయితే చైనా వాయకులు ఇప్పటికీ ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలలో

టెండరు నోటీసు

ఈ ఆఫీసుకు కావలసిన స్టేషనరీ వస్తువులు సప్లయి చేయుటకుగాను సీలు చేయబడిన టెండర్లు 26-5-65 లోగా కోరబడుచున్నవి. టెండరు ఫారములు, నిబంధనలు, సప్లయి చేయవలసిన వస్తువుల పట్టిక ఈ ఆఫీసు నుండి 22-5-65 వరకు పొందవచ్చును.

(సం.) యస్. వెములు,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఎ.పి. ఖాదీ మరియు వి.ఐ. బోర్డు
హైదరాబాద్

సెంట్రల్ రైల్వే రైల్వేడాక్యుమెంట్లు పోయినవి

ఈ దిగువ తెల్పబడిన డాక్యుమెంట్లు, వాటి కెదురుగా పేర్కొనబడిన స్టేషన్లలో పోయినట్లుగా తెలియవచ్చుటవలన వాటి అక్రమ ఉపయోగమువలన మోసపోకుండుటకుగాను హెచ్చరించడమైనది

1. పెద్దాపల్లి నెం. 642801 నుండి 642850 వరకు కల్గిన ఎక్సెస్ ఫేర్ టికట్ పుస్తకము సమూత్రము ఉపయోగించకుండానే పోయినది.

2. విజయవాడ (ఇబిఓ) ఫ్రమ్ లోకల్ ఎక్సెస్ ఫేర్ టికట్ పుస్తకము నెం. 758101 నుండి 758150 వరకు కల్గిన పుస్తకంలో 758101 నుండి 758108 వరకుగల ఫాయిల్ ఆఫ్ ఫోలియో ఉపయోగించబడి, నెం. 758109నుండి 758150 వరకు ఉపయోగించని స్థితిలో పోయినది.

3. చిట్ గిడ్డ ఫ్రమ్ ఫారెన్ బి.పి.టి. ప్యాసింజరు బుక్ నెం. 98800 నుండి 98824లో, ఫాయిల్ ఆఫ్ ఫోలియో నెం 98816 పోయినది

4 విజయవాడ లోకల్ ఎక్సెస్ ఫేర్ టికెట్ పుస్తకము నెం 617251 నుండి 617300 కల్గిన సమాత్రము ఉపయోగించనిది పోయినది

5 కాజీపేట ఫ్రమ్‌లోకల్ ఎక్సెస్ ఫేర్ టికెట్ పుస్తకము నెం 672751 నుండి 672800లో 672751 నుండి 672787 వరకు గల ఫాయిల్ ఆఫ్ ఫోలియో నెంబర్లు ఉపయోగించబడి 672788 నుండి 672800 వరకు ఉపయోగించని స్థితిలో పోయినవి.

ఆంధ్ర ఆయుర్వేద హోమియోపతి బోర్డులు ప్రకటన

ఆయుర్వేద యునాని ప్రవృత్తి హోమియోపతి ప్రాక్టిషనర్లకు ఈపారి పరీక్షలు 1965 సెప్టెంబరు 27 28 తేదీలతో జరుగుతాయి ఆంధ్ర ఆయుర్వేద హోమియోపతి బోర్డులో 'బి' తరగతిలో శాశ్వతముగా రిజిష్టరు చేయించుకొన్న ప్రాక్టిషనర్లకొరకు ప్రత్యేకంగా ఈ పరీక్షలు తిరుపతి విజయవాడ విశాఖపట్నము కేంద్రాలలో జరుగుతాయి నిర్ణీత పరీక్ష రుసుముతోపాటు దరఖాస్తులు ఈ కార్యాలయానికి చేరవలసిన ఆఖరు తేదీ విలంబన రుసుము లేకుండా అయితే 31-7-1965 ఒక రూపాయి విలంబన రుసుముతో అయితే 16-8-1965 16-8-1965 తేదీ సాయంత్రము 5 గంటల తరువాత ఈ కార్యాలయానికి చేరే దరఖాస్తులు ఎట్టి పరిస్థితిలోను అంగీకరించబడవు

ఈ కార్యాలయమునుంచి అభ్యర్థులకు దరఖాస్తు ఫారములు పంపబడుతున్నాయి ఏ అభ్యర్థికైనా 31-5-65 లోగా దరఖాస్తు ఫారం అందనట్లయితే రిజిష్ట్రారు నుంచి తెప్పించుకోవచ్చును

అభ్యర్థులు తాము శాశ్వతముగా రిజిష్టరు చేయించుకొన్న తేదీ మంచి మూడేళ్ళలోగా అయినా వైద్య విభాగాలలో ఈ బోర్డులు జరిపే ప్రవేశపరీక్షలలో ఉత్తీర్ణులు కావలసి వుంటుందని గ్రహించాలి. అలాకాని పక్షంలో ఎట్టి నోటీసు లేకుండానే వారి శాశ్వతత్వము రద్దు చేయబడుతుంది.

13-5-1965.
కార్యదర్శి మోతీగల్లీ,
హైదరాబాదు-2

కె. వి. నారాయణరావు
రిజిష్ట్రారు.

తాండూరు తాలూకాలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ప్రారంభోత్సవం

తెలంగాణాలో ఇతర ప్రాంతాలకు విస్తరింపజేయదలచినట్లు డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

తెలంగాణాలో మొట్టమొదటిదైన బెన్నూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

ఇక్కడికి 70మైళ్ళ దూరంలో తాండూరు తాలూకాలోని బెన్నూరు గ్రామంవద్ద కాగ్నానదిపై నిర్మించిన ఈ పథకానికి 60లక్షల వ్యయమైనది. ఈ పథకం ద్వారా 280 యకరాలకు నీరు లభిస్తుంది. నదినుండి 30హార్స్ పవర్ల మోటార్లతో నీరుతోడి పంట కాలువల ద్వారా నీరు పరఫరా చేస్తారు.

ఈ పథకం వ్యయం యకరానికి 800రూపాయల పడుతుంది. 3 మాసాల స్వల్ప వ్యవధిలో పథకం పూర్తి అయింది ఇంత స్వల్పకాలంలో యింత తక్కువ వ్యయంతో ఇటీవలి కాలంలో ఏ మైనర్ ఇరిగేషన్ పని పూర్తి కాలేదు.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టినందుకు హైదరాబాద్ జిల్లాపరిషత్తును, తాండూరు పంచాయతి సమితినీ ముఖ్యమంత్రి అభినందించారు.

వర్షపాతం చాలా తక్కువగా ఉన్న హైదరాబాద్ వంటి జిల్లాలో భూసారరక్షణ అత్యంత ప్రధానమని ముఖ్యమంత్రి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

జిల్లాలో భూసార రక్షణ కార్యక్రమాలు విశేష ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ఉద్బోధించారు. భూసారరక్షణ మరియు పద్ధతులపై ఉదారంగా రుణాలు మంజూరు చేయవలసిన అవసరాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని అన్ని మెట్ట ప్రాంతాలలో బావులకు విద్యుదీలు కారియెత్తుతున్నప్పటికి ప్రభుత్వం పంకల్పించినట్లు కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

రైతులు ఉత్పత్తిని అధికం చేయడానికి ఈ సహాయక కార్యక్రమాలను ఇతోధికంగా ఉపయోగించుకోవాలని ఆయన రైతాంగాన్ని హెచ్చరించారు.

తాండూరు తాలూకాకు రావడం ఇదే మొదటిసారి అయినప్పటికి పరిస్థితి సాధారణంగా అన్ని రంగాలలోను వెనుకబడివున్న హైదరాబాద్ జిల్లా సమస్యలు తనకు తెలుసునని ఆయన అన్నారు.

తాండూరు తాలూకాలో 24 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా జరిగినందుకు కూడా ఆయన హర్షం ప్రకటించారు.

ఒక్క కొత్తగూడెంలోనే థర్మల్ పథకంద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి 100కోట్ల కెక్కువ మొత్తాన్ని పెట్టుబడి పెడుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు ఈ ప్రాజెక్టు పని త్వరితగతిని సాగుతున్నదని ఇందులో ఒక భాగమైన కిన్నెరసాని ఆనకట్ట నిర్మాణ పథకం గడువుకు ముందుగానే పూర్తి కావచ్చినదని ఆయన ప్రకటించారు.

ప్రధానమైన వాణిజ్య కేంద్రంగా తాండూరు కు ఉజ్వలమైన భవిష్యత్తు కలదని, లైసెన్సు ఇచ్చిన సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం త్వరలో ప్రారంభం కాగలదని ఆయన అన్నారు. పాలిటెక్నిక్ కావాలన్న అభ్యర్థన గురించి పస్తావిస్తూ అందుకు 2 లక్షల మేరకు విరాళాలు పోగుచేయాలని ఆయన చెప్పారు.

హైదరాబాద్ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పథకాలకు మంచి అవకాశం ఉందని, పనులను త్వరగా పూర్తిగా చేయించు కోవడానికి ప్రజలు ఒత్తిడి తెచ్చుకోవాలన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. రామదేవరావు మాట్లాడుతూ తాండూరు తాలూకాలో 16 400 యకరాల ఆయకట్టుగల 5 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులున్నాయని వాటికి 90 లక్షలు ఖర్చు అగలవని అన్నారు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. కె. వెన్నారెడ్డి మాట్లాడుతూ తాండూరు తాలూకాలోని ఇతర ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం త్వరలో చేపట్టవలసి కోరారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ భోజారెడ్డి జిల్లా ఇంజనీరు శ్రీ కేవన్ రావు, పథకం పత్తర నిర్మాణానికి సహకరించిన ఇతర అధికారులను, అధికారులను అభినందించారు. జిల్లా కాంగ్రెసువాదుల ఏకైక నాయకుడుగా డాక్టర్ చెన్నారెడ్డి ఆదర్శప్రాయమైన నాయకత్వం వహిస్తున్నందుకు ఆయనను జోహారులర్పించారు.

పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సంగెం లక్ష్మీబాయమ్మ, శ్రీ కె. వి. రఘువీరారెడ్డి యం. పి. శ్రీ మాణిక్యరావు యం.యల్.సి కూడా ప్రసంగించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ బుచ్చిరెడ్డి ఆర్థికమంత్రికి, ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

చంగోలు గ్రామానికి 40 వేల వ్యయంతో సమకూర్చిన మంచినీటి పథకం కూడా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు 10 రోజుల స్వల్పవ్యవధిలో పలపథకాన్ని పూర్తిచేయగలిగినందుకు ముఖ్యమంత్రి గ్రామస్థులను అభినందించారు.

ఎయిర్ వైస్ మార్షల్ ఎస్. ఎస్ గోయల్ గత ఆదివారంనాడు బేగంపేట వద్ద శిక్షణ పూర్తిచేసిన పైలట్ ఆఫీసర్లకు బహుమతులను ప్రదానం చేసిన దృశ్యం

నెహ్రూకు ఎన్ కుమార్ జోహార్లు

అకోలా మే 17 (పి.టి.ఐ)

జవహర్ లాల్ నెహ్రూకు ప్రెసిడెంట్ ఎన్ కుమార్ నిన్న జోహార్లర్పించారు.

జవహర్ లాల్ మరణంతో తిరిగి పెలితి పర్చడినదని ఎన్ కుమార్ అన్నారు.

ఆఫ్రికా, ఆసియా సమైక్య మహాసభకు విచ్చేసిన వివిధ దేశాల ప్రతినిధి వర్గాలకు సన్మానం ఏర్పాటు చేసిన సందర్భంలో ఎన్ కుమార్ పై విధంగా అన్నారు.

నెహ్రూపట్ల ఆఫ్రికా ఆంతటా ప్రజలకు గౌరవాభిమానాలు కలవని భారత ప్రతినిధి వర్గనాయకుడు సాహేబు ఉద్దేశించి మాట్లాడు తూ ఎన్ కుమార్ అన్నారు

కర్నూలుజిల్లాబ్లాకులలో క్యూములేటివు డిపాజిటు కాతాలు

(ఆంధ్రభూమి విశేష)

కర్నూలు మే 17

ఈజిల్లాలోని వివిధబ్లాకులలో, ఏప్రిల్ నెలలో కొత్తరకం క్యూమ్యులేటివు పద్ధతిపై కాలపరిమితిని నిర్ణయించిన డిపాజిటు కాతాలు ప్రారంభించడానికి ప్రత్యేకకృషి జరిపినందువల్ల 429 కొత్త కాతాలు ప్రారంభించబడినట్లు స్వల్ప మొత్తపు పొదుపుఉద్యమ జిల్లా అధికారి శ్రీ కె. వి. రామానుజం ఇక్కడ చెప్పారు.

కర్నూలుజిల్లా పరిషత్తు పిల్లలు ఉద్యోగస్థులు, వేతనాలనుండి పొదుపు చేసేవర్గంలో సభ్యులుగా చేరారు. ప్రతి నెల 128మంది జిల్లాపరిషత్తు పిల్లలు స్వల్పమొత్తపు పొదుపుఖాతాకు డబ్బు చెల్లిస్తున్నారు

కర్నూలుజిల్లాలోని 128జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలలో, 24 ఉన్నత పాఠశాలలలో వేతనాలనుండి పొదుపుచేసే వర్గంలో సభ్యులుగా చేరారు. మొత్తం 246మంది క్యూమ్యులేటివు డిపాజిటు చెల్లిస్తున్నారు.

ఈపథకాన్ని సమీప భవిష్యత్తులో 123 పాఠశాలలకు విస్తరింపదలచినట్టు జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ కె. వెంకటరెడ్డి చెప్పారు.

కచ్ నుండి పాక్ సైనికులను గెంటివేయడానికి చర్యలు

జనసంఘ నాయకుడు శ్రీ ఉపాధ్యాయ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

కచ్ మడుగు ప్రాంతంనుండి పాకిస్తానీ దురాక్రమణదారులను గెంటివేయడానికి భారత ప్రభుత్వం తీవ్రమైన పరిశీలన చర్యలు గైకొనాలనియు అఖండభారత జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ అన్నారు.

బ్రిటన్ రాజీపడిపోవడంలో తమకెటి ప్రయోజనం కనిపించలేదని పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

భారత-పాకిస్తాన్ పరిహద్దుల పొడవునా పరిమితళ్ళ దూర ప్రాంతంలోని ముస్లిమ్‌ల సందరమాత్కడినుండి ఖాళీచేయించి పరిహద్దులకు దూరంగాఉండే ప్రాంతాలకు తరలించాలని ఆయన సూచించారు. పాకిస్తానీ విద్రోహులను ఇండియాలో ప్రవేశించకుండా నిరోధించడానికి ఇది అవసరం. మతాతీతమైన విధానానికికూడా ఇది విరుద్ధంకాదని ఆయన అన్నారు.

"మరింత వాస్తవికమూ, దృఢమూ" అయిన విధానాన్ని అవలంబించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. లేనిపక్షంలో "భారత భూభాగాన్ని కొద్దికొద్దిగా కబళిస్తూఉద్రిక్తతను" కొనసాగించడానికి పథకంచేసిన చైనా పాకిస్తానీలను ప్రోత్సహించడమే కాగలదని ఆయన అన్నారు.

భారత-టిబెట్ పరిహద్దుల రక్షణ కార్యక్రమం ఇంకా సరిగా లేదనడానికి మానాకనుమగుండా చైనీయులు చొచ్చుకు రావడమే కారణమని ఆయన అన్నారు. మన రక్షణ బలాన్ని కొంతపరుగా పటిష్టంచేసిన మాటవాస్తవమే అయితే దురాక్రమణ ప్రతిఘటనకు సైనిక సంఖ్య కోసం ఇంకా రెట్టింపయినా చేయాలి. అణ్వస్త్రాలతో సహా ఆధునికమైన ఆయుధాలను సమకూర్చడానికి పూర్తిగా కృషి చేయాలని ఆయన అన్నారు.

20 సంవత్సరాలనుండి 22 సంవత్సరాల వరకూ వయస్సుగల కారందరికి నిర్బంధంగా సైనిక శిక్షణనిచ్చే పద్ధతిని కొంతకాలంపాటు అమలు పరచాలని ఆయన సూచించారు.

దేశశ్రేయస్సుకు అనుగుణమైన రీతిలో వాస్తవిక దృక్పథంతో విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవాలని ఆయన అన్నారు. రష్యా, అమెరికా రెంటితోటి స్నేహ సంబంధాలు కలపాలిపడికపై ఆ విధానాన్ని రూపొందించుకోవాలి. భారత - పాకిస్తాన్ వ్యవహారంలో జోక్యం చేసుకోరాదని అమెరికాకు చెప్పారు. ఆయుధ సహాయం అందజేసూ అమెరికా ప్రమేయం పెట్టుకోకపోతే ఇరుదేశాల మధ్య త్వరగా శాంతి నెలకొంటుందని ఆయన అన్నారు.

కచ్ వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలనే ప్రతిపాదనను ఆయన వ్యతిరేకించారు. బలప్రయోగానికి తలపడి 1960వ ఒప్పందాన్ని పాకిస్తానే ఉల్లంఘించినది కాబట్టి చాలా ఇండియా కట్టుబడి ఉండనవసరం లేదని ఆయన అన్నారు.

పేక్ అబ్దుల్లా, మీర్జాఅఫ్జల్ బేగ్‌లను దేశద్రోహ నేరంపై విచారణ జరపాలని, పెలిసైట్ ప్రభుత్వాన్ని నిలదీయాలని, కాశ్మీర్‌ను భారత దేశంలో విలీనం చేయటానికి తక్షణమే చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

విదేశాలలో పేక్ అబ్దుల్లా జరిపిన జాతి వ్యతిరేక కార్యకలాపాలను శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వంటి అబ్దుల్లా అనుకూలురు సమర్థిస్తున్నారనీ, వారి ప్రకటనలను జాగ్రత్తగా గమనించాలనీ శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

సహకారోద్యమం అభివృద్ధికి సంఘం

శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ప్రత్యేకంగా ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 17 (పి.టి.ఐ)

సహకారోద్యమాభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించే నిమిత్తం కేంద్ర ఆహారమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ప్రత్యేకంగా ఒక ఉన్నతాధికార సంఘం ఏర్పడింది.

సమాజాభివృద్ధి సహకారశాఖ మంత్రి అధికారుల స్టేట్ మంత్రి ప్లానింగ్ కమిషన్ లోని సహకార వ్యవహారాల నిరాక్షక సభ్యుడు, రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్ నలుగురూ ఈ సంఘంలో శాశ్వత సభ్యులుగా ఉంటారు.

వ్యవసాయోత్పత్తిబోర్డు కార్యదర్శి ఈ కమిటికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు ఈ సంఘం నెలకు ఒకసారి సమావేశమవుతుంది.

తూర్పు పాకిస్తాన్‌లో ముస్లింలీగులకు చుక్కెదురు

కరాచీ, మే 17 (రాయిటర్)

ప్రెసిడెంట్ మహమ్మద్ అయూబ్ ఖాన్ పార్టీ అయిన ముస్లింలీగు పశ్చిమ పాకిస్తాన్‌లో ఎన్నికలు గెలుచుకోగలిగింది కాని తూర్పు పాకిస్తాన్‌లో మాత్రం ఇండిపెండెంటు, ఇతర ప్రతిపక్షాలనుండి తీవ్ర పోటి నెదుర్కొంటున్నది. పశ్చిమ పాకిస్తాన్ ప్రాంతీయ అసెంబ్లీలో ఇంతవరకు వెల్లడైన 127 స్థానాలలో ముస్లింలీగు 96 స్థానాలు గెలుచుకున్నది.

తూర్పు పాకిస్తాన్‌లో మాత్రం ఇంకా వరకు వెల్లడైన 127 ఫలితాలలో ముస్లింలీగుకు 62స్థానాలే లభించాయి. ఉభయ ప్రాంతీయ అసెంబ్లీలలోను ఒక్కొక్కచానికి 150 స్థానాలున్నాయి

ఒక నియోజకవర్గంలో రెండు పక్షాలవారిమధ్య స్వల్పమైన ఘర్షణ చెలరేగి చివరకు వోటింగు జాయి జరపడింది.

ఇండియాపై పాక్ అసత్యప్రచారం

యుద్ధవిరమణ కృషిని ప్రతిఘటిస్తున్నామట

కరాచీ, మే 17 (పి.టి.ఐ)

కచ్ మడుగు ప్రాంతంలో పోరాట విరమణకు "న్యాయము సహేతుకము. అయినప్పటికీ మా కాశ్మీరు పొందించడానికి ఇండియాయే అడ్డుపడుతున్నట్టు ఇక్కడ ఆరోపిస్తున్నారు.

పోరాట విరమణకై జరుగుతున్న చర్యలు నిదానంగా జరగడానికి ఇండియా అనుసరిస్తున్న తప్పుడు కారణమని పాకిస్తాన్ పత్రికలు అదేనంలోని అసోసియేటెడ్ ప్రెస్ అనేవార్తా సంస్థ నిన్న ఒకవార్త ప్రచారంచేసింది.

ఇదిఇలాఉండగా, పోరాటవిరమణపై పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి అజాజ్ అహ్మద్‌తో బ్రిటిష్ హైకమిషనర్ సర్ మారిస్ జేమ్స్ మొన్న తిరిగి చర్చలు ప్రారంభించారు.

భారత, పాకిస్తాన్ వైఖరులలో కలవ్య జ్యాపాన్ని సీలయినంతవరకూ తగ్గించడానికి వారు ఉభయులూ కృషి చేసేటట్టు లావల్పిండిమంది ఒక వార్త వచ్చింది.

కీవనీద్వారా చైనా అణ్వస్త్ర ప్రయోగం

టోక్యో, మే 17 (రాయిటర్)

గత శుక్రవారంనాడు చైనావారిచే చేసిన అణ్వస్త్రాన్ని కీవనీక్షిపణి ద్వారా ప్రయోగించినట్లు బహుశా ప్రచారంగల వార్తాపత్రిక అసాహిషి శుక్రవ, గత రాత్రి పెకింగ్ నుండి వచ్చిన ఒకవార్తను ప్రచురించింది.

పెకింగ్‌లోని అసాహి విలేకరి చైనా ప్రధాన్యాకి పన్నిహిత వర్గాలు ఈ విషయం చెప్పినట్టు వ్రాశారు.

మధ్యప్రదేశ్ ఎన్.సి.సి. వైమానిక దళ శిక్షణ శిబిరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, మే 17

సికింద్రాబాద్ లేపికోర్ గ్రౌండ్‌లో ఎయిర్ వింగ్ ట్రెయినింగ్ కాంప్ వార్షిక శిబిరం ముగిసిన సందర్భంగా నేడు పెరేడ్ జరిగింది.

బేగంపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండర్ గ్రూప్ కెప్టెన్ జి. డి. అత్వినో వందనస్వీకారం చేసారు.

కవాతు జరిగిన అనంతరం వందనమర్పణ జరిగింది

మధ్యప్రదేశ్ ఎన్. సి. సి. ఎయిర్ వింగ్‌కు చెందిన 126 మంది కాడెట్ లు కవాతులో పాల్గొన్నారు. మే 5 న తేదీన శిబిరం ప్రారంభమైనది. కాడెట్ లు వివిధ విద్యావిషయాలను ప్రదర్శించారు. కాడెట్ పి. సి. రులాధోయి పెరేడ్‌కు నాయకత్వం వహించారు.

క్రమశిక్షణ ప్రాముఖ్యాన్ని గురించి గ్రూప్ కెప్టెన్ అత్వినో కాడెట్‌లను ఉద్బోధించారు. మన దేశానికి యువకులు, క్రమశిక్షణనుఅలవరచుకున్నవారు అయినవారుకుల అవసరం ఎంతైనా ఉందని, ఎన్. సి. సి కాడెట్ లు దేశానికి మాతన నాయకత్వం లభింపజేయవచ్చునని ఆయన అన్నారు.

స్క్వాడ్రన్ లీడర్ ఎం. ఎస్. రావే ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి. డైరెక్టరు, పబ్లిక్ రిలేషన్స్ డిప్యూటి డైరెక్టరుకు, అమెరికన్ కల్చరల్ సెంటరుకు కృతజ్ఞత తెలియజేశారు.

ఇద్దరు స్త్రీల నుండి 50 వేల రూపాయల వజ్రాల స్వాధీనం

కలకత్తా, మే 17 (పి టి ఐ)

సింగపూర్ నుండి వస్తున్న ఇద్దరు స్త్రీ ప్రయాణీకుల నుండి 50 వేల రూపాయలకు పైగా విలువకల వజ్రాలను డమ్‌డమ్ విమానాశ్రయంవద్ద కస్టమ్స్ అధికారులు నిన్న స్వాధీనపరచుకున్నారు.

చిన్నచిన్న మూటలలో కట్టిపెట్టెలో దాచిఉండగా అధికారులు వీటిని పట్టుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ ఇద్దరు స్త్రీలను ప్రశ్నించడానికిగాను నిర్బంధించారు.

కావలెను

పవర్, పెన్ అపరేటర్లు కావలెయును అనుభవమునుబట్టి జీతములివ్వబడును.

దరఖాస్తులను

మెస్సర్స్ ఇండియా లీఫ్ మాన్యుఫాక్చరింగ్ కం. ప్రైవేటు లిమిటెడ్
బి-33 ఇండస్ట్రియల్ ఎస్టేట్,
పనతివగర్, హైదరాబాద్-13
(ఆంధ్రకు పంపండి)

మహబూబ్‌నగర్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్

బ్రహ్మాండమైన వేలం అమ్మకం

పెట్టుబడికి అపూర్వమైన అవకాశం

మహబూబ్‌నగర్ కొత్త బస్సు స్టాండు ప్రక్కన మెయిన్‌రోడ్డు మీద సుమారు [2] యకరముల భూమి 25-5 1965 మంగళవారం ఉదయం 10 గంటలకు అదే ప్రదేశములో బహిరంగముగా వేలం వేయబడును ప్రస్తుతం ఆ భూమిలో కలప డిపో కలదు

వేలంకు సంబంధించిన వివరములు, కాలూకాకో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, మహబూబ్‌నగర్ వారి ఆఫీసు నందు పని వేళలలో తెలుసుకొనవచ్చును.

కె. సిద్ధలింగప్ప
(ప్రెసిడెంట్)

డబ్బుమిగులించి ఆనందించండి

డాయింగు, యిటింగ్ గైడ్ రు. 6/
పేర్ల జాబితా మెరిక్ (ప్రచురణ) 825 బొమ్మలతో 5/
ఫోటోగ్రఫీ 3/
వైవాహికజీవితం 300 బొమ్మలతో 5/
పైంటింగ్ కటింగ్ డు 4/
కోక్కోకశాస్త్రం బొమ్మలతో 5/
350 జోక్స్ - రిళ్ళగైడు 8/

ప్రతి పుస్తకానికి 1-25 పోస్టేజి అదనం వి.పి.పి లేదు బ్యాముందుగా పంపాలి

ILFA BOOK DEP. (IPA)
Rafatganj, Aligarh (U.P.)

నేడే చూడండి! నేడే చూడండి!!

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

పురజనుల కోరికపై తిరిగి విడుదల!

శుక్రవారం 21వ తేదీన 2-30కు మ్యాట్నీతో ప్రారంభం!

వి. వి. ఎస్ ప్రొడక్షన్స్ వారి:-

చెంచులక్ష్మి

కథాకథనము: నార్నే శ్రీధరరావు, అంజలిదేవి, ఎస్.వి. రంగారావు, రేలంగి

నిర్మాత దర్శకుడు: బి.ఎ. సుబ్బారావు
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

ప్యారడైజ్ - పిక్చర్స్

—నవయుగ—

సినిమాలు

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 మ ప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని కృష్ణ కర్ణామృతం 6-55 మాతృకము శ్రావణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతం (భక్తి గీతాలు) 7-30 గానమాధురి 7-45 కమలాదేవి ధన్ శ్రీ ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలిత సంగీతం 8-30 పేరి శ్రీరామశర్మ:పయోలిన్ 9-00 వార్తా పఠన మాచన, ప్రసారసమాప్తి

మ 12-30 కార్మికుల కార్యక్రమము విజయవాడ నుండి రిలే 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 విద్యార్థి గోష్ఠి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మాచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 రమూలాత్ బాయ్ 2-30 ప్రసార సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-30 హైదరాబాద్ నివేదికలు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ నివేదికలు 7-30 చిత్ర కదంబం 8-00 పెద్దరు కన్న చిక్కనిది నాటిక 8-30 ఆచార్య శంకర శాస్త్రి శాస్త్రి శివానందహరి 8-45 ఈ మధ్యపుపాట 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 కమలాదేవి ధన్ శ్రీ: ఠుమ్రీ 10-00 సినిరస ఉర్దూలో కార్యక్రమము 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మాచన. ప్రసారసమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

కడప

235.5 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా 6-00 నుండి. రా 9-30 వరకు

99.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉ 5-30 హైదరాబాద్ ఎ వరె 7-40 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వరె 9-00 వాతావరణమాచన, ప్రసార సమాప్తి. 42.02 మీ. (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ 12-30 హైదరాబాద్ ఎ వరె 1-30 వీణ, 1-40 హైదరాబాద్ ఎ వరె 2-01 మనర్ల శివరాం 2-30 ప్రసార సమాప్తి.

సా 6-00 హైదరాబాద్ ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వరె 8-30 వేణి శ్రీరామశర్మ వయోలిన్ 8-45 హైదరాబాద్ ఎ వరె 9-15 చెప్పుకోతగ్గ వార్తలు 9-30 హైదరాబాద్ ఎ వరె 9-45 మనర్ల శివరాం 10-30 హైదరాబాదు ఎ వరె 10-35 వాతావరణమాచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 సుప్రభోదయం, ప్రసారవిశేషాలు 6-40ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 మాతృముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 చతురంగం 7-30 వి. బి. కనకదుర్గ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలిత సంగీతము (హైదరాబాద్ నుండి రిలే 8-30 హైదరాబాద్ వరె 9-00 ప్రసారసమాప్తి

మ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 లలిత సంగీతం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మాచన ప్రసారసమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాదు నుండి రిలే) 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వరవిలోదిని 7-45 ప్రహాదరావు జాతీయ శత్రు ప్రసంగము (హిందీ) 7-55 విరామ సంగీతం 8-00 నాటిక (హైదరాబాదు నుండి రిలే) 8-30 ఫిల్మ్ సంగీతం 8-45 కార్యబృందం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-45 లలిత సంగీతం 10-00 వి. బి. కనకదుర్గ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మాచన, ప్రసారసమాప్తి, జనగణమన.

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.